ఆంధ్రపత్రిక

Regd No M 1118

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంవత్సరం 50 • సంచిక 300

బుధవారం 5-2-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నయంచేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా - 1.

కాశ్మీర్‌లో జనవాక్యసేకరణ: మండలి చర్చలో పాక్ బెదిరింపు

పాత నిర్ణయానికి భారత్ కట్టుబడి ఉండేట్లు చూడాలని భుట్టో వాదన

ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలకు ప్రభుత్వ ఆహ్వానంపై హాజరైన గిరిజన నాయకులు 1 వ తేదీన, ఆగ్రాకు, ఫతేపూర్‌సిక్రికి వెళ్ళారు. వారు తాజ్‌మహల్‌వద్ద ఉండగా తీసిన చిత్రమిది.

సమితికార్యాలయం, ఫిబ్రవరి 4:

ఐక్యరాజ్యసమితి జమ్మూ, కాశ్మీర్‌లో జనవాక్యసేకరణ జరిపించాలనే 16 సంవత్సరాలనాటి నిర్ణయాన్ని వెంటనే అమలుజరపాలని పాకిస్తాన్, భద్రతామండలి సమావేశంలో కోరింది. పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో మాట్లాడుతూ, నిర్ణయానికి స్వయంగా బద్ధమైవున్న భారతదేశం, ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపనీ చేయకుండా ఉండేటట్లు చూడవలసిందిగా మండలిని ఆయన అభ్యర్థించారు.

కాశ్మీర్ సమస్యకు శాంతియుతమైన సత్వర పరిష్కార మార్గాన్ని సాధించటానికి భద్రతామండలి చర్య తీసుకోవాలని చెపుతూనే, అట్లా ఏచర్యా తీసుకోనట్లయితే తీవ్ర ప్రతీకారచర్యలకు తిరిగి పూనుకోవటం జరుగుతుందన్న బెదిరింపును శ్రీ భుట్టో స్ఫురింపజేశారు.

కాశ్మీర్ సమస్య, భారత, పాకిస్తాన్ సంబంధాలకు విషప్రాయంగా తయారైందనీ, దీని మూలంగా యీ ఉపఖండశాంతమధ్య విరోధ ఉద్రిక్త పరిస్థితి, ఆసియా శాంతికే ముప్పు తెచ్చిపెట్టేటంత ప్రమాదకరంగా తయారైందనీ ఆయన అన్నారు.

న్యాయము, గౌరవప్రదము అయిన పరిష్కార మార్గాన్ని తక్షణం సూచిస్తేగాని యీ ప్రమాదస్థితి తొలగిపోదన్నారు.

ఆ రాష్ట్రాన్ని బలవంతంగా కలిపివేసుకోటానికి భారతదేశం తన పథకాన్ని కొనసాగించాలనే దృఢంగా నిర్ణయించుకున్నదని శ్రీ భుట్టో చెప్పారు.

"భద్రతామండలి భారత పాకిస్తాన్‌లకు సంబంధించిన సమితి సంఘము తీర్మానించిన ప్రకారం జమ్మూ కాశ్మీర్ ప్రజలు, తమ స్వయం నిర్ణయహక్కును అమలు జరుపుకునేటట్లు చేయటానికి పాకిస్తాన్ శపథం తీసుకున్నది." అన్నారు.

కాశ్మీర్ సమస్యపై యీ సమావేశం జరగటం, యీ రెండు సంవత్సరాల కాలంలోను మళ్ళీ యిదే మొదలు.

ఈ వివాదంపై తన ప్రభుత్వ వాదాన్ని ప్రతిపాదించేందుకునాను శ్రీ భుట్టో ప్రత్యేకంగా యిక్కడికి వచ్చివున్నారు. ఈ ప్రత్యేక వసీదర యిక్కడికి వచ్చివున్న భారత విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, పాకిస్తానీ ప్రతినిధికి అభిముఖంగా ఆసీనులై నారు.

పాకిస్తాని ప్రతినిధి గంటన్నరసేపు నేడు సంభాషించినమీదట, మండలి బుధవారంనాటికి (గురువారం తెల్లవారుఝామున 2 గంటలకు) వాయిదాపడ్డది. ఆరోజు శ్రీ చాగ్లా ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

భారత, పాకిస్తాన్‌లతో ఏదీ మండలి సభ్యదేశం కాదు. నేటి సమావేశానికి బ్రెజిల్ ప్రతినిధి సీనార్‌కార్లాస్ ఆల్‌ఫెడో బెర్నార్డెస్ అధ్యక్షతవహించారు. మండలిలోని యితర దేశాలు : బొలీవియా, బ్రిటన్, ఫోర్మోసా, చెకోస్లొవేకియా, ఫ్రాన్స్, ఐవరీకోస్ట్, మొరాకో, నార్వే, సోవియట్ యూనియన్, అమెరికా.

కాశ్మీర్ ప్రజలను యిదేవిధంగా బలవంతముగా ఆణచివేస్తూవుండే పక్షంలో పాకిస్తాన్ ప్రభుత్వం చూస్తూ వూరుకుంటుందని భావించరాదన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితులు మారిపోయాయనే వాదాన్ని పూర్వపక్షం చేయటానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రయత్నించారు.

తమ హక్కులు శాంతియుతంగా సాధించబడుతాయని సమితి యిచ్చివున్న హామీపై ఆయుధవినర్జన చేసినవారికి ప్రతికూలంగా యీ మార్పు పనిచేయగలదని భావించేటట్లయితే, దౌర్జన్యచర్యలు పునరుద్భవింపజేయటానికి వారిని ప్రోత్సహించినట్లు కాబోతుందా?' అని శ్రీ భుట్టో ప్రశ్నించారు.

అలాంటి ప్రతికారచర్యలకు పాకిస్తాన్ పూనుకుంటుందని ఆయన ప్రత్యక్షంగా చెప్పకపోయినప్పటికీ, రాష్ట్రంలో 'తిరుగుబాటు' చెలరేగినప్పుడ్డా తానిప్పుడు యిక్కడికి రావలసివచ్చినట్లు, చిత్రింపజూచినప్పటికీ శ్రీ భుట్టో బెదిరింపులోని అంతరార్థం స్పష్టంగా తెలుస్తూనేవున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ భుట్టో ముందుగా తయారు చేసుకొనివచ్చిన ప్రసంగ పాఠాన్ని ఒకేఒక సందర్భంలో మాత్రం మార్చుచేశారు. అయితే 1957, 1962 లో మండలిలో ప్రసంగించిన పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫరుల్లా ఖాన్‌కంటెగాని, జనవరి 16 న తాను మండలికి స్వయంగా వ్రాసినలేఖకంటెగానీయిచ్చిన విశేషంగా ఏమీ చెప్పలేదు.

1948, 64 లో కాశ్మీర్ పరిస్థితిని గురించిన సందర్భంలో ఆయన తన ప్రసంగాన్ని మార్చిచెప్పారు. పాతంలో యీ విధంగా వుంది. "పరిస్థితులు మారిపోయాయని చెప్పవలసివుంటే అని యీ విధంగా మాత్రమేమారాయి. 1948 లో కాశ్మీర్ ప్రజలు, గిరిజన తెగలు, కాశ్మీర్‌లో భారతదేశంపై పోరుసాగిస్తూనే వుండేవారు. 1964 లో వారట్లా సాగంలేదు." నేటి ప్రసంగంలో గిరిజనతెగల ప్రస్తావనను పరిహరించి "యిటీవలనే వారు తిరుగుబాటులేవదీశారు" అని మార్చిచెప్పారు.

శ్రీ భుట్టో ప్రసంగం ముఖ్యంగా 1951, 1957 నాటి మండలి తీర్మానాల ననుసరించి తయారు చేయబడ్డది. భారతదేశం యీ తీర్మానాలను ఉల్లంఘిస్తూ, మండలిని ధిక్కరిస్తున్నది' అన్నారు.

ఈ తీర్మానాలు రెండూ ముఖ్యంగా సిఫార్సులాంటివి. వాటిని భారతదేశం ఎప్పుడూ ఆమోదించి వుండలేదు.

ఆసియా ప్రతినిధులు ఉపయోగార్థం, కాశ్మీర్‌లో భారత వలనవాదాన్ని గురించి స్వయంనిర్ణయ సూత్రాలను గురించిన వాదాలనుగూడా ఆయన వికరువుపెట్టారు.

పాకిస్తాన్‌ను చిన్నరాజ్యంగా చిత్రిస్తూ, పొరుగునవున్న పెద్దదేశం మనకు ప్రమాదకరంగా పరిణమించిందని కాబట్టి మండలి, సమితి మనపట్ల సానుభూతి చూపాలని ఆయన చెప్పారు.

మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం అపహరింపబడిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లోని

(5 వ పేజీ చూడుము)

గురుమూర్తి రాజీనామా?

రాజధానిలో వదంతులు: రవాణామంత్రి వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 4: "తాము రాజీనామా ఇచ్చినట్లు వచ్చిన వదంతులు గూర్చి అడుగగా సమాధానము దాటవేసి "చూస్తూవుండండి ఏమి జరుగుతుందో"నని రవాణాశాఖమంత్రి శ్రీ బి. గురుమూర్తి అన్నారు.

కర్నూలులో బస్సుల జాతీయీకరణను గూర్చి సుప్రీంకోర్టు తీర్పు కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని నిన్న కార్మిక, రవాణాశాఖమంత్రి చెప్పారు.

తీర్పువలన అందగానే ప్రభుత్వ దృక్పథంలో వివిధ సమస్యలు పరిశీలించబడతాయనీ, వస్తుతము ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, అడ్వకేట్ జనరల్, ఆర్. టి. సి. లీగలు అడ్వయిజరు ఢిల్లీలో కేసుకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చిస్తున్నారని అన్నారు.

కార్పరేషన్‌లోని ప్రతిపక్షసభ్యులు ముగ్గురు ఒక సమస్యి ప్రకటనలో సుప్రీంకోర్టుతీర్పు పరిశీలనకు వెంటనే రాజీనామా లివ్వాలని ముఖ్యమంత్రి సంకల్పించడములో ఉద్దాత్తత వుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఆంధ్ర రాజకీయాలను కదిల్చివేశాయనీ, ప్రజాస్వామ్యవాదానికి కిట్టుబడిన ప్రభుత్వము యొక్క నిర్వహణ తీరు బయటపడిపోయిందని రవాణా శాఖ మంత్రిపదవికి అంటిపెట్టుకొని వుండటము ఉచితమేనని వుందని ప్రకటనపై సంతకాలుచేసిన శ్రీయుతులు జగ్‌జీవన్ ప్రసాద్ జైస్వాల్, నజీరుద్దీన్, జహందర్ అఫ్సర్‌లు వాదించారు.

ఆఫ్రికాలో విప్లవాలకు అవకాశం: చౌ వివరణ

అమెరికాతో మంతనాలకు సిద్ధం: చైనాప్రధాని పర్యటన సమాప్తి

మొగదిషూ,(సోమాలియా), ఫిబ్రవరి 4: 'ఆఫ్రికాఖండం అంతటా విప్లవలవకాశాలు అద్భుతంగా ఉన్నాయి' అని చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై నిన్న పత్రికా విలేఖరులతో గోష్ఠిచేస్తూ ఇక్కడ వెల్లడిచేశారు. ఆయన 6 వారాల ఆఫ్రికన్ రాజ్యాల పర్యటన ముగిసింది.

శ్రీ చౌ యిలా అన్నారు:

"నేను అనేకమంది నాయకులను కలుసుకున్నాను. సామ్రాజ్యవాదం, పాత, కొత్త వలసవాదాలకు వ్యతిరేకంగా విడువకుండ పోరాటం జరపటానికి, విప్లవాన్ని ముందుకు సాగించటానికి వారిలో చాలామంది తమ సంసిద్ధతను మాచించారు.

"వారు సాంఘిక సంస్కరణలను నిర్వహించటానికి చరిత్రగతినిమార్చటానికి ప్రయత్నించే అభివృద్ధిదాయకశక్తులను ఎదుర్కొనటానికి కృతనిశ్చయులై వున్నారు. నరిమైన నాయకత్వాన్నిస్తే, జనసమూహాలశక్తిపై నమ్మకంగా ఆధారపడి జాతీయ ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగిస్తే కొత్తగా స్వాతంత్ర్యం తెచ్చుకుంటున్న ఆఫ్రికన్ రాజ్యాలు తప్పక ఉజ్వలభవిష్యత్తును సృష్టించుకోగలవని మాకు నమ్మకంతోవుంది.

ఆఫ్రికన్‌రాజ్యాలతో చైనా ఏర్పరచుకునే సంబంధాలలో శాంతియుత సహజీవనం, బాండుంగ్ సమావేశపు మార్గాలపై ఆధారపడిన విధానాన్ని అనుసరిస్తున్నదని ఆయన తెల్పారు.

ఆఫ్రికన్లు, ఆసియావాసులు సమైక్యతను, సహకారాన్ని సదా పెంపొందించుకోవటం అవసరమని ఆయన సూచించారు.

చైనా వద్దలేకుండా, తక్కువ వడ్డీలకు బుణాలు యిస్తున్నదని ఆయన చెప్పారు. చైనాప్రభుత్వం స్వదేశీ సిబ్బందిని కూడా సరఫరా చేస్తున్నదనీ, ప్రత్యేక సౌకర్యాలను కోరకుండా పెక్కేళ్ళదేశాలను సందర్శించటానికి కూడా యిష్టం చూపుతున్నదని శ్రీ చౌ వెల్లడిచేశారు.

అమెరికాతో చైనా సంబంధాలను గూర్చి మాట్లాడుతూ పోర్మోసా సమస్యను శాంతియుతమైన సంప్రదింపుల్ద్వారా పరిష్కరించుకోవాలనే తాము కోరుకుంటున్నామని శ్రీ చౌ ఎన్‌లై అన్నారు. అయితే అమెరికా చైనాభూభాగంపై దుర్మార్గపుదాడికు దిగితే, తుదివరకు పోరాటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. "మంత్రనాయీద మమకారం అల్పహీనతకు చిహ్నంకాదు" అన్నారు.

ఎక్కడ విముక్తిపోరాటాలు ప్రారంభమైనా వాటిని అమెరికా కమ్యూనిస్టు ఉద్యమాలక్రింద పరిగణిస్తున్నదని, అందువల్ల కమ్యూనిస్టులకు మంచి ప్రచారం జరుగుతున్నదని అన్నారు.

"విప్లవాలు ఎగుమతిచేయ్యే సరుకు అ కాదు" అన్నారు.

మద్రాసుకు ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుని రాక

శ్రీ కామరాజ్‌తో ఇష్టాగోష్ఠి

మద్రాసు, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొట్టాపాటి బ్రహ్మయ్యగారు నిన్న ఇక్కడికి వచ్చారు వీరు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను రాత్రి కలుసుకొని కొంతసేపు సంభాషించినట్లు తెలియవచ్చింది. ఈ చర్చలో ఆంధ్ర ముఖ్యమంత్రి రాజీనామా ప్రసక్తి, అధిష్ఠాన వర్గం ఒకవేళ వీరి రాజీనామాను ఆమోదిస్తే, వారిస్థానే ఎవరిని కొత్తనాయకుడిగా ఎన్నుకోవాలనే విషయమూ వచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీ బ్రహ్మయ్యగారు వేటిపియంత్రం విమానంలో హైదరాబాద్ తిరిగి వెడుతున్నారు.

అధనపు శిస్తు సత్యాగ్రహం:

4 గురు శాసనసభ్యులతోసహా 113 మంది అరెస్టు: విడుదల

ప్రజల ఆదరం తక్కువగావున్నట్లు అధికారవర్గాల అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 4:

అదనపుశిస్తుకు వ్యతిరేకముగా 'సత్యాగ్రహము' సందర్భమున వివిధస్థలాల్లో కొంతమందిని కస్టడిలోకి తీసుకున్నట్లు నేడు ఇక్కడ రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చెప్పారు. అయితే తరువాత వారిని వదిలేశారని అన్నారు.

"అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకముగా నిన్న సత్యాగ్రహములో పాల్గొన్న 160 మందిలో దాదాపు 74 మందిని నిర్బంధములోకి తీసుకున్నట్లు, వారిలో చాలామందిని వదలేసినట్లు రాజధానికి అందిన వార్తాద్వారా తెలుస్తున్నది.

అఖిలపక్ష కార్యాచరణసంఘంవారి సత్యాగ్రహమునకు రాష్ట్రం అంతటా మద్దతు తక్కువగావున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తోంది. ఖమ్మం, వరంగల్లు, నల్గొండలాంటి స్థలాల్లో సామాన్యజనములనుండి ఎక్కువ వుత్సాహము కనబడటంలేదని ఆ వర్గాలవారు అంటున్నారు.

దేవరకొండలో శ్రీ వి. పెద్దన్న యం. ఎల్.ఎ. 23 గురి జట్టుకు, సూర్యాపేటలో ఉప్పల మల్యాదు యం. ఎల్. ఎ. 13 గురి జట్టుకు నాయకత్వముపహించారు. మధ్యాహ్నమువరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

ఖమ్మంలో శ్రీ రజీబ్ అలీ నాయకత్వమున సత్యాగ్రహముచేసిన 17 మందిని జిల్లా కలెక్టరు కచేరీవద్ద అరెస్టు చేశారు. అంతకు ముందు ఈ బృందానికి పాపటపల్లి సెంటర్లో ఘనమైన వీడ్కోలివ్వబడింది.

మధిరలో 65 సంవత్సరాల వయస్సుగల మ్యాట్రిస్ నాయకుడు శ్రీ పట్టికొండ దానయ్య నాయకత్వమున జరులుదేరిన 12 మంది గల జట్టువారు సత్యాగ్రహము చేసినందుకు అరెస్టు చేశారు.

మెదకులో మునిసిపల్‌కౌన్సిల్ సభ్యుడు, యువజననాయకుడు శ్రీ అగమయ్యను మరో 10 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

సిద్దిపేటలో తాలూకా కచేరిదగ్గర శ్రీ బాలారెడ్డి నాయకత్వమున సత్యాగ్రహము చేసిన 10 మందిని అరెస్టుచేశారు.

పోలీసులు లాఠీఛార్జి చేసినట్లు, సత్యాగ్రహము చేయకపోయినా కమ్యూనిస్టుపార్టీ జిల్లాసంఘం సభ్యుడు శ్రీ సిరజ్‌ను కస్టడీలోకి తీసుకున్నట్లు అఖిలపక్ష కార్యాచరణ సంఘం కార్యాలయంద్వారా తెలుస్తున్నది.

మాజీపేటలో ఒక సత్యాగ్రహబృందానికి దానని నాయకత్వంవహించాడు. కిలవలో శ్రీ సిద్యాం నాగిరెడ్డి నాయకత్వమున ఆయిదుగురు కలెక్టరు కచేరీముందు సత్యాగ్రహము చేశారు.

సత్యాగ్రహము సందర్భమున జిల్లాకలెక్టర్లకు ప్రత్యేకమైన ఆదేశాలు ఏమీ ఇచ్చివుండలేదని అధికార ప్రతినిధి ద్వారా తెలుస్తున్నది. బహిరంగ శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత వారిపైనవున్నది. రీసిటల్‌మెంటు ఎప్పుడో జరుగవలసినది, రకరకాల పన్నులు రద్దు అయినవిషయాన్ని ప్రజాళికలు, రైతులకు చేకూరుతున్న మేళ్ళను 4,47,000 మందికి బంజర్లను పంపిణీ చేసిన విషయాన్ని జిల్లాకేంద్రాలలో విరివిగా ప్రచారము చేయడానికి ప్రభుత్వము పూనుకున్నది.

అరెస్టు చేసి దరిదాపు విడుదల చేయబడిన 113 గురిలో నలుగురు శాసనసభ సభ్యులు వున్నట్లు పి. టి. ఐ. వార్త తెలుపుతోంది. అఖిలపక్ష కార్యాచరణ సంఘం ప్రేరణతో నేడు ఆంధ్రప్రదేశ్‌లోని 20 కేంద్రాలలో సత్యాగ్రహము ప్రారంభమైంది.

8 జిల్లాల్లో కొన్ని ముఖ్యపట్టణాల్లో మాత్రము సత్యాగ్రహము ప్రారంభమైనట్లు అధికార వర్తమానము ద్వారా తెలుస్తున్నది.

తెలంగాణాలో 10 చోట్ల, ఆంధ్రలో 1 చోట సత్యాగ్రహము జరిగినట్లు కార్యాచరణ సంఘం కార్యాలయానికి అందిన నివేదికలద్వారా తెలుస్తున్నది.

అన్నిచోట్ల సత్యాగ్రహము ఒకేపద్ధతిలో జరిగింది. నినాదాలు చేసుకుంటూ, ఊరేగింపుగా డివిజనల్ ఆఫీసు, కాక్టరేట్, తాలూకాఆఫీసు వీధివుంటే దానివద్ద చేరి గేట్ల దగ్గర అటకాయించడము చేయడము పద్ధతిగా వుంది. కార్యాలయాలు వెళ్ళకుండా బలవంతముగా అడకాయించినచోట ఆటకాయించినవారిని న్యూసెన్సు పిట్టర్ క్రింద అరెస్టుచేసి వదిలేస్తున్నారు.

భువనగిరిలో 8 మంది స్త్రీలు శాసనసభ్యురాలు శ్రీమతి అరుట్ల కమలాదేవి నాయకత్వమున తాలూకా కచేరిని పికెటుచేశారు.

యల్లందులో శ్రీ కె. యల్. నరసింహారావుతోసహా 13 గురిని అరెస్టుచేశారు. వరంగల్‌లో నరసింహారావుమ బెయిలుమీద వదలివేశారు. బెయిలు ఇచ్చినా ఇచ్చకపోయినా పోలీసు నిర్బంధములోకి రమ్మంటూ వారికి కబురంపారు.

భద్రాచలంలో శాసనసభ్యుడు మహమ్మద్ తహశీల్ నాయకత్వమున 50 మంది కమ్యూనిస్టులు అర్. డి. ఒ. ఆఫీసుకు ఊరేగింపుగా వెళ్ళారు. వరంగల్లులో ఊరేగింపుకు శ్రీ యస్. మోహన్‌రావు నాయకత్వము వహించారు. జనగాంలో శాసనసభ్యుడు శ్రీ రాఘవులు మరో 15 మంది సత్యాగ్రహం చేశారు.

ప్రొద్దుటూరులో

అదనపుశిస్తుకు వ్యతిరేకముగా ఇవాళ ఉదయం 10 గంటలకు తాలూకా కచేరీముందు సత్యాగ్రహము చేసినందుకుగాను తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. పి. దాగన్నను మరో 9 మందిని నిర్బంధములోకి తీసుకున్నారు.

అటకాయిస్తేనే అరెస్టులు

నేటి సత్యాగ్రహముగూర్చిన సమగ్ర వివరిక అందలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు. కేవలం సత్యాగ్రహం చేసినందు కు ఎవరినీ అరెస్టుచేయరని, అటకాయించినప్పుడు అవసరమైన చర్య తీసుకుంటారని ఆయన అన్నారు.

పొగాకులోని పోలోనియం వల్ల శ్వాసకోశాల్లో కాన్సర్

అమెరికా శాస్త్రజ్ఞుల పరిశోధన

లండన్, ఫిబ్రవరి 4:

పొగాకు ఆకుల్లో అల్ప అల్పంగావుండే పోలోనియం అనే అణుధార్మిక శక్తికల్గిన ఒకానొక లోహద్రవ్యం మూలంగా సిగరెట్లు త్రాగే వారికి శ్వాసకోశాలలో కేన్సర్ వ్యాధి ఉద్భవిస్తున్నట్లు వైద్యవేత్తలు అనుమానిస్తున్నారు.

సిగరెట్లను త్రాగేవారిలో ఎందుకు ఈ కాన్సరు శ్వాసకోశాలలో అధికంగా ఉద్భవిస్తున్నదో అమెరికాలో గట్టి పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలలో పాల్గొంటున్న హార్వర్డ్ విశ్వ విద్యాలయం "ఫిలియాల జిమ్మల్" భద్రపు 'సెన్సు' జర్నల్‌లో ఒక వ్యాసం వ్రాస్తూ పొగ త్రాగే వారి శ్వాసకోశాలలో కాన్సర్ వ్యాప్తికి ఈ పోలోనియం కారణం కావచ్చునని సూచించారు.

ఒక ధాతువు (ఎలిమెంటు) కోసం పరిశోధన చేస్తూ ఉండగా, ఈ పోలోనియం పీకికి ఆకులలో ఉన్నట్లు తేలింది. అయితే ఇందువల్లనే ఈ శ్వాసకోశాలలో కాన్సర్ వ్యాప్తి తెలుతున్నదని ఎట్లా అనగలం? అందుకు వీరు చూపిస్తున్న దువత్తి ఇది: సిగరెట్లు త్రాగడం అలవాటైన వ్యక్తులు మరణించిన తర్వాత ఒక బదుగురిని శవపరీక్ష చేశారు. వారి శ్వాసకోశాలలో ఈ పోలోనియం అధికంగా కన్పించింది. అంటే పొగ త్రాగడం అలవాటు లేనివారు మరణించిన అనంతరం జరిగిన శవ పరీక్షలవల్ల తేలిన అంశాలతో పోలిస్తే ఈ త్రాగేవారి శ్వాసకోశాల్లోకన్నా పొగ త్రాగినవారి శ్వాసకోశాల్లో ఈ ధాతువు అధికంగా ఉంది.

నజీవమైన వస్తువులు, పుక్కలు, ఇసుక్కుగల అణుధార్మిక శక్తి కల్గిన ధాతువులో ఈ పోలోనియం గూడా ఒకటి. అయితే ఈ పోలోనియంలో ఒక విలక్షణమైన గుణం ఉంది. ఇతర ధాతువులకంటే తక్కువ వేడికి ఇది ఆవిరిగా మారిపోతుంది. (వాపా)



ప్రత్యేకతతో చేయువారు
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 631TL Greens Advtg

* వర్గ ప్రకటనలు *

వేలం నోటీసు

శ్రీకాకుళం జిల్లా, పాలకొండ తాలూకా, వీరఘట్టం పంచాయితీకిచెందిన మార్కెట్టు, కార్టు & బస్సు స్టాండులలో పీజులు వసూలు చేసుకునే హక్కు, బస్సు స్టాండులో 1 మండి వరకు స్టాలులు వేలము ఆక్రమించుకొనే హక్కు 1964–65 సం॥కు వీరఘట్టం పంచాయితీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అధికారమును పొంద బడిన వారిచేగాని తే 10–2–64 దీ మ॥ 2–30 గం॥ లగాయితూ బహిరంగముగా వేలం జరిపించబడును. గాన పాటదార్లు హాజరుకావచ్చును. షరతులు వగైరా వివరము ఆఫీసువేళలో పొందవచ్చును.

డి. అప్పలనాయుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
వీరఘట్టం, 30–1–1964.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

No. AA6/10431/63 తేది 28-1-64

టెండరు నోటీసు

ఆంధ్రయూనివర్శిటీ న్యూక్లియర్ ఫిజిక్సు డిపార్టుమెంటుకు వర్షించరు సప్లయిచేయుటకు సీలు టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 14–2–64 వ తేదీ సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషన్స్ కావలసిన వారు దరఖాస్తుతో రు. 4/– వాటి ఖరీదు (కిందటంపి రిజిస్ట్రార్‌గారిమంచిపొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటిఫికేషను

1964–65 సంవత్సరమునకు (1) స్టేషనరీ ఆర్టికల్స్, (2) ప్రింటింగు మరియు బైండింగువర్కు, (3) పశువులకు, బండ్లకు నంబరింగ్ ప్లేట్స్, (4) పశువులకు మేత, కప్పు వేస్పి ఆర్టికల్స్, పెట్రోలు, డీసెల్ ఆయిల్ మరియు ఎక్విప్‌మెంటు మొదలగువని సప్లయి చేయుటకు నిర్ణీతఫారములపై సీల్డు టెండర్లు 26–2–64 వ తేది సాయంత్రము 4 గంటల వరకు కమిషనరుగారిచే అందుకొనబడి అదేరోజు సా॥ 4–30 గంటలకు తెరువబడును. అయిటములు (1), (2), (3) మరియు (4) టెండరు పారము మరియు నిబంధనలు ఒక్కొక్క సెట్టుకు రు. 1/– చెల్లించి క్రింద సంతకముదారువద్ద పొందవచ్చును. సీల్డు టెండరు డిపాజిట్టు అయిటము (1) కి రు. 50/–మరియు అయిటములు(2)మరియు (3)ఒక్కొక్కదానికి రు. 25/– కట్టవలెను.

(సం) కె. యల్. కాంతారావు కమిషనరు
మున్సిపల్ ఆఫీసు, విజయనగరము 31-1-64.

కుస్తీ పోటీలు !

అఖిల ఆసియా ఛాంపియన్‌షిప్ 1964

మద్రాసు, తేనాంపేట కాంగ్రెస్ గ్రౌండ్స్ నందు

5-2-64 బుధవారం రా॥ 7 గంటలకు

అల్‌రాడ్ గోవా (The Heavyweight Champion of the World) VS **అజిత్ సింగ్** (Pride of India)

అల్ రాడ్ గోవా, వెస్టు యిండిస్ వాసులు. వీరు బలమైన మరియు వేగమైన మల్లయుద్ధ వీరులుగా ప్రపంచఖ్యాతి పొందినవారు. సిసి ఆశ్చర్యకూడ. అజిత్ తన మల్లయుద్ధ జీవితంలో ఒక బలీయమైన మల్లయుద్ధ వీరుడు అల్ రాడ్ గోవాను ఎదుర్కొంటున్నారు. మరియు

కుల్‌వంత్ VS బాబా పహిల్‌వాన్
Tag Team ... Non Stop
నజీర్‌దర్ మరియు యూసర్‌దర్ VS **బారన్‌వాన్ హెగ్గిత మరియు నన్ ఆఫ్‌కాంగ్**

రెఫ్రీ: గోల్డ్‌డిన్
రేట్లు: రు. 10, 5, 3, 1.25
తేది: 5-2-64 ఉ॥ 9 గంటలనుండి గ్రౌండ్‌వద్ద లభించును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి క్రింద తెలిపిన వివిధ వాహనాలకు ఇంజను, ఛేసిస్ మరియు బాడీని ఓవరు–హాల్ చేయవలసియున్నది.

లేలాండ్ కామెట్ యంకె III	—240 బస్సులు	డాడ్జ్ పార్గో	—58 బస్సులు
టాటా మెర్సిడ్ బెన్జ్	—43 „	జెడ్ పార్డు	—26 „

పై విషయములో ఆసక్తిగల సంస్థలు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్–20 వారికి వారి యొక్క షరతులు మరియు నిబంధనలు మరియు వారియొక్క పూర్తి కపాసిటీ వివరములతో వెంటనే ఓవర్‌హాల్ చేయగల వాహనాల్ సంఖ్య మొదలగునవి తెలుపుతూ వ్రాయవలెను. ఉత్తరములు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు 1–3–1964 వ తేదీన లేక అంతకు ముందుగా చేరునట్లుగా పంపవలెను.

ప్రకటన

ఆర్. సి. నెం. 348/B/64

త్యాళ్ళూరు పంచాయితీ సమితిలో దిగువ కనపరచిన పనులకుగాను ది॥ 10–2–64వ తేదీ సాయంత్రం 4 గంటలకు సీలుచేసిన టెండర్లు పిలువబడుచున్నవి. ది. 3–2–64నుండి 8–2–64 వరకు టెండరు షెడ్యూలు త్యాళ్ళూరులో అభిలమను. టెండరు షెడ్యూలు ఖరీదు, ప్రథమ ధరావతు సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రారులో త్యాళ్ళూరు పంచాయితీ సమితి నిధులను జమకట్టి సదరు చలానాను దాఖలు చేయవలెను. ఇంకంటాక్ట్ క్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సి సర్టిఫికేటు కూడా టెండరు షెడ్యూలుకు జతపర్చవలెను.

పనుల సంఖ్య	పని పేరు	కంట్రాక్టు విలువ	ప్రథమ ధరావతు	టెండరు షెడ్యూల్ ఖరీదు	కాల పరిమితి
			గు.	రు.	
1.	త్యాళ్ళూరులో విస్తరణాది కార్యక్రమ రెండుస్కూళ్ళకు నిర్మించుటకు–4 వ బ్లాక్	K. 2.	315–00	5–10	31–3–64
2.	త్యాళ్ళూరులో సిబ్బంది వసతిగృహమునిర్మించుట	K. 2.	157–00	5–10	31–3–64
3.	త్యాళ్ళూరులో కన్నతల్లి రాధాదారణ కేంద్రమును కట్టుటకు,	K. 2.	150–00	5–10	31–3–64

(సం.) ఆర్. వి. సుబ్బారావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, త్యాళ్ళూరు.

గోదావరి వ్యాయామ విద్యాసప్తాహం

ఎమ్. అప్పారావుకుసన్మానం

రాజమండ్రి, ఫిబ్రవరి 1: తూర్పుగోదావరిజిల్లా వ్యాయామవిద్యా వారోత్సవాలు, జనవరి 31 తేదీన వీరేశలింగం హయ్యర్ సెకండరీ విద్యాలయంలో–నవభారత గురుకుల ప్రధానాచార్యులు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షతను జరిగాయి.

బాలభటోద్యమరచ్చ్రి ప్రముఖులు శ్రీ అవసరాల రామారావు వ్యాయామవిద్యా ప్రదర్శనోత్సవాలను ప్రారంభించేశారు.

మొత్తం 500 మంది విద్యార్థి–విద్యార్థినులు 38 రకాల వ్యాయామ భంగిమలను ప్రదర్శించారు.

షాడే బాలికావిద్యాలయం, ప్రభుత్వబాలికా విద్యాలయం బాలికలుకూడ యిందు ఉత్సాహంతో పాల్గొన్నారు.

వీరేశలింగం హయ్యర్ సెకండరీ విద్యాలయ వ్యవస్థాపకులు శ్రీ మొండేటి లక్ష్మీపతి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఆర్. వి. సత్యనారాయణరాజు (ప్రభుత్వవిద్యాశాఖలో వ్యాయామవిద్య ప్రధాన ఇన్‌స్పెక్టరు) బాల బాలికలు ఆటలలో పాల్గొనేందుకు తలిదండ్రులు ప్రోత్సాహమిచ్చి, వారిపిల్లల ఆరోగ్యం తద్వారంగా జాతి పటిష్ఠత పెంపొందింప కోరుకున్నారు.

గురుకుల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొట్టి వరసింహారావు ప్రసంగం అనంతరం ఫుట్‌బాల్‌మేటి ఆటగాడు శ్రీ ఎం. అప్పారావు (కాకినాడ) డాక్టర్ కె. ఎస్. శ్రీరామ్మూగారలను ప్రసిద్ధక్రీడారంగ వ్యక్తులుగా ఉదహరించి యీ ఉత్సవాలలో సన్మానించారు. (స్వ. వి.)

స్వర్ణకారుల దరఖాస్తు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: 'స్వయం వృత్తి స్వర్ణకారులు' గా పని చేసుకో దలచిన స్వర్ణకారులు దరఖాస్తులు దాఖలు చేసుకోవలసిన తేదీని ప్రభుత్వం ఫిబ్రవరి 29 వరకు పొడిగించింది. ఇంతకుముందు వారికి జనవరి 31 వ తేదీవరకు మాత్రమే గడువిచ్చారు.

నటులు కావలెను

"శ్రీశైలక్షేత్ర మహిమ" చరిత్రాత్మక డాక్యుమెంటరీ చిత్రం, తనెల 10వ తేదీనుంచి 14 వరకు శ్రీశైలంలో షూటింగ్ జరుపుచున్నాము. శ్రీరాముడు; శివాజీ; రాయలు; వేషములకు ఉత్సాహవంతులైన "యువకులు" కావలెను. వెంటనేహాటలోతో వివరాలుకోరుతున్నాము.

ఎస్. కల్యాణరావు & కంపెనీ
చిత్రనిర్మాతలు; మద్రాసు-24.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 4: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. నువ్వులియ్యం	75/84
2. దొడ్డులియ్యం	56/57
3. అక్కుళ్ళులియ్యం	57/62
4. సంబరు19 లియ్యం	57/61
5. గొటి లియ్యం	
6. నెం. 24 లియ్యం	
7. ఎస్. కె. కే. లియ్యం	
8. కుసుమ లియ్యం	
10. డిల్లీ బొగాలు లియ్యం	
11. తెల్ల జొన్నలు	46/48
12. దాస్తి జొన్నలు	38/40
13. పచ్చ జొన్నలు	37/38
14. వసువు	140/155
15. కందులు	72.50/74.50
16. ఎర్రకందులు	69/70
17. పెసలు	60/69
18. మినుములు	63.75/65.50
19. బంగలు	
20. శనగలు	55/55
21. ఉలవులు	32/32.50
22. బెల్లము	59/68
23. మిర్చి	100/205
24. చింతపండు	68/83
25. ఉలిగడ	18/24
26. గోధుమలు	65/71
27. ఎర్రగోధుమలు	
28. కుర్క గోధుమలు	
29. కుసుమలు	49/50
30. నువ్వులు	100/125
31. ఇలాతి వలుకు చిన్నది	75/80
32. ఇలాతి వప్పు పెద్దది	102/104
33. ఆముదాలు	58/62
34. వత్తి గింజలు	35/39
35. మూనె	17 87
36. పెద్ద కందిపప్పు	98/100
37. చిన్న కందిపప్పు	90/92
38. పెసరపప్పు	86/90
39. శనగ పప్పు	87/91
40. పీస శనగ పప్పు	65/69
41. మినుపప్పు	84/85
42. బంక పప్పు	68/68.50
43. ధనియాలు	112/118
44. ఇలాతికాయ	

వెండిమార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 4: సమ్మిదా రామవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 264–00
2. వెండి 10 గ్రాములు రు. 2-70

ఆంధ్రపై రైల్వేస్ గెలుపు

మద్రాసులో మండల బాస్కెట్‌బాల్ పోటీలు

మద్రాసు, ఫిబ్రవరి 3: పేటిరాత్రి ఎగ్మూర్ స్టేడియమ్‌లో జాతీయ దక్షిణ మండల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభంకాగా మద్రాసు, భారత రైల్వేస్ టీములు కేరళ, ఆంధ్రప్రదేశ్‌లపై గెలుపొందినవి.

ఆంధ్ర–రైల్వే మ్యాచిలో రైల్వేవారు విరామ సమయానికి 23–26 పాయింట్లతో వెనుకబడివున్నారు. విరామానంతరం అబ్బాస్, మీనాక్షి సుందరంల ప్రతిభవల్ల రైల్వేస్ 58–56 పాయింట్లతో గెలుపొందింది.

మద్రాసు కేరళ మ్యాచ్ 72–62 పాయింట్లతో నోడింపబడింది.

పంజాబ్ పోలీసులకు హాకీ టైటిల్

జయపూర్, ఫిబ్రవరి 3: నేడిక్కడ 13 వ అఖిలభారత పోలీస్ క్రీడోత్సవంలో హాకీఫైనలులో పంజాబ్ మధ్య ప్రదేశ్‌ను 4–0 గోలులతో నోడించింది.

విరామ సమయానికి పంజాబ్ పోలీసులు ఒక్కగోలు ఆధిక్యతలో మాత్రమే వున్నారు.

ఢిల్లీలో జాతీయ టేబుల్ టెన్నిస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: న్యూఢిల్లీలో ఫిబ్రవరి 14 నుంచి 23 వ తేదీవరకు 25 వ జాతీయ, అంతరరాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతవి,

పురుషుల పోటీలో హైదరాబాద్‌తో సహా 16 టీములు పాల్గొంటున్నవి. స్త్రీలమ్యాచీలలోకూడా హైదరాబాద్ పాల్గొంటుంది.

తిరువాంతియూర్ హైరోడ్డులో (మద్రాసు) జీవన్‌లాల్ (1929) లిమిటెడ్‌వారు రు 2½ కోట్లు ఖర్చుతో నిర్మిస్తున్న అల్యూమినియం రోలింగ్‌మిల్లులకు మద్రాసుముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం బుధవారం శంకుస్థాపన జరిపారు. నాటి సభకు అధ్యక్షతవహించిన రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హేమ్‌చంద్ కె. షా గారలను తదితరులను కూడా చిత్రంలో చూడవచ్చు.

క్రీడారంగం:

నాల్గవటెస్ట్ భారతజట్టులో హనుమంత్‌సింగ్‌కు స్థానం

కలకత్తా టెస్ట్ పోటీకూడా "డ్రా"గా సమాప్తి

కలకత్తా, ఫిబ్రవరి 3: భారత్ ఇంగ్లండులకు ఐదురోజులపాటు యిక్కడ జరిగిన మూడవటెస్ట్ క్రికెట్ పోటీ "డ్రా" అయినది. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీనుంచి ఢిల్లీలో జరిగే నాల్గవటెస్ట్ క్రికెట్ పోటీకి భారతజట్టు నిర్ణయమైనది.

ఆర్. ఎస్. సర్దేసాయిలో రాజస్థాన్ ఖాటి బ్యాట్స్‌మన్ హనుమంత్ సింగ్ ను తీసుకొనడం తప్పితే మార్పేమీలేదు.

సర్దేసాయి పెప్పెయిడ్ వర్షించందువల్ల కలకత్తా టెస్ట్‌లో చివరి మూడురోజులూ ఆడనేలేదు.

నాల్గవ టెస్టుకు భారతజట్టు వివరమిది.

వాడేకర్ (కెప్టెన్), కుందరన్ (వికెట్‌కీపర్), మంజ్రేకర్, బోర్డే, జయసింహ, నడ్కర్ణి, దురాని, నర్దేశాయి, దేశాయి, చంద్రశేఖర్, హనుమంత్‌సింగ్.

నమోయ ఆటగాడు: పాల్కార్.

రిజర్వులు: కృపాల్‌సింగ్, ఇంజినీర్, ఎస్. జి. గయక్వాడ్.

ఇంతవరకు జరిగిన మూడు టెస్ట్ క్రికెట్ పోటీలో "డ్రా" అయినవి.

నేడు సమాప్తమైన మూడవ టెస్ట్ క్రికెట్ పోటీ స్కోరు వివరమిది.

భారత్: మొదటి ఇన్నింగ్స్–241.

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్–267.

భారత్: రెండవ ఇన్నింగ్స్–ఏడు వికెట్లకు 300 'డిక్లేర్'.

ఇంగ్లండు: రెండవ ఇన్నింగ్స్–రెండు వికెట్లకు 146.

బౌలింగ్–పి–జయసింహా– బి. పోర్కే–35.

బిలింగ్–బి–దురాని–13.

స్మిత్–బాట్‌కాలేదు–75.

కార్డ్–బాట్ కాలేదు–13.

ఎక్స్‌ట్రాలు–9.

మొదటి వికెట్ 30 పరుగులకు, రెండవ వికెట్ 87 పరుగులకు పడింది.

నడ్కర్ణికి బహుమతి

మూడవ టెస్ట్‌లో పాల్గొన్న అందరిలోకి పిల్చ్చు ఆటగాడుగా ఆర్. జి. నడ్కర్ణిని నిర్ణయించి ఆయనకు సేలమ్ డెమెమోరియల్ ట్రాఫీ బహూకరించారు. శ్రీ డే బెంగాల్ క్రికెట్‌సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

శ్రీ హనుమంతసింగ్ ఇంతవరకు ప్రథమ శ్రేణి క్రికెట్ పోటీలో 2084 పరుగులు చేసివున్నారు.

రాజమండ్రి ఫుట్‌బాల్ జట్టు గెలుపు

రాజమండ్రి, ఫిబ్రవరి 2: జనవరి 29 తేదీనుంచీ ఫిబ్రవరి 1 తేదీవరకూ–నవభారత్ గురుకుల సెకండరీ విద్యాలయంలో, ఫుట్‌బాల్ ఆటపోటీలూ– శ్రీ కాకి ప్రభాకరరావు స్మారక బాడ్మింటన్ పోటీలూ నిర్వహించబడినవి. 8 ఫుట్‌బాల్ టీములూ–7 బాడ్మింటన్ జట్లూ పోటీలో పాల్గొన్నాయి. రాజమండ్రి విద్యామండలంలోని ఉన్నతపాఠశాలల జట్టులకు మాత్రమే ప్రవేశమివ్వబడినది.

ఫిబ్రవరి 1 తేదీ సాయంత్రం ఆటల పోటీలలో పాల్గొనవారికి బహుమతి ప్రదానం జరిగినది. సభకు, గురుకులస్థాపకులూ–ప్రధానియైన శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొట్టి వరసింహారావు స్వాగతం చెప్పారు. డాక్టర్ కుమారి అమీ లగస్టన్ బహుమతిప్రదానం చేశారు.

ఫలితములు: ఫుట్‌బాల్– (1) గవర్నమెంటు సకలార్థపాఠశాల, రాజమండ్రి. (రజత పంకం, పతకాలు.) (2) బాధరన్ హైస్కూలు, అల్కాట్‌కోట. (రజతపాత్ర.)

బాడ్మింటన్: (1) వీరేశలింగం హయ్యర్ సెకండరీస్కూలు, రాజమండ్రి. (రజతపతకం) (2) మున్సిపల్ హైస్కూలు, రాజమండ్రి. (రజతపాత్ర.)

ప్రత్యేక బహుమతులు: ఫుట్‌బాల్: శ్రీ ఆర్. చివనత్యనారాయణ (గవర్నమెంటు సకలార్థ విద్యాలయం, రాజమండ్రి.)

బాడ్మింటన్: శ్రీ టి. పరేశ్వరరావు ('మురమండ'జిల్లా పరిషత్తు హైస్కూలు.)

నవభారత గురుకుల వ్యాయామ విద్యా శిక్షకులు శ్రీ టి. విజయరాజా వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

మదనపల్లిలో బెంగుళూరు గెలుపు

హాకీ ఫైనల్సులో మద్రాసు టీము ఓటమి

మదనపల్లి, ఫిబ్రవరి 3: ఆంధ్ర హాకీ అసోసియేషన్ నిర్వహించిన త్రిలోకేశర్ అఖిలభారత గోల్డ్ కప్ హాకీ టోర్నమెంటులో నిన్న ఫైనలులో బెంగుళూరు జట్టు ఇండియన్ టెలిఫోన్ ఇన్‌స్టిట్యూట్ మద్రాసు టీము పోల్స్ రిప్రజెంటేషన్ క్లబ్‌ను ఒకే ఒక గోలులో ఓడించింది.

ఆంధ్ర ప్రత్యేక సాయుధ పోలీస్ కమాండెంట్ మేజర్ కల్యాణరావు (తరువాత ఆంధ్ర హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కూడా) విజేతలకు, ద్వితీయస్థానం సంపాదించినవారికి బహుమతులు అందజేశారు.

రాష్ట్రసంఘ అధ్యక్షుడు శ్రీ టి. ఎన్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ టోర్నమెంటు చరిత్రను సింహావలోకనం చేశారు. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ పి. రామచంద్రరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జయప్రదంగా కొనసాగినవి.

శ్రీ కె. వజ్రాండరావు వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది.

"మిస్టర్ హైదరాబాద్" (1964) గా వెయిట్‌లిఫ్టింగ్ పెడరేషన్ పోటీలో గెలుపొందిన శ్రీ ఎ. కృష్ణస్వామి.

కర్నూలు లోనల్ ఫండ్ ఆస్పత్రిలో కొత్తవార్డును ఆంధ్ర శాసనసభాపతి శ్రీ బి. ఎ. సుబ్బారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

మద్రాసు వార్తలు

ఆవడిలో టాంకుల ఉత్పత్తి

గడువుకంటే ముందే జరిగే ఏర్పాట్లు

మద్రాస్, ఫిబ్రవరి 3: ఖాజీపేట్ల కార్మికుల సహకారము, పరిపక్వంగా అయిదారాలు, ముందుగుండు సౌకర్యాల ప్రదేశంలో సయం సమృద్ధమైనట్లు కేంద్ర రక్షణశాఖ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు ఇక్కడ అన్నారు.

శ్రీ రఘురామయ్య ఇవాళ ఉదయం ఆవడిలోని భారీ వాహనాల కర్మాగారమును సందర్శించి జరగబోయేదేమి శ్రీ యం. సింధియా ఉత్పత్తికి సంబంధించిన సమస్యలను చర్చించారు. ఉత్పత్తిని ప్రారంభించే తేదీని ముందుకు జరుపుటకు యత్నించబడినందిగా కేంద్ర మంత్రి ఫాక్టరీ అధికారులకు తెల్పారు. ప్రణాళిక కార్యక్రమము సమీక్షించి 1965 చివరిలో ఉత్పత్తి ప్రారంభము గావలసియుంది.

రక్షణ పరికరాల ఉత్పత్తికి ప్రవేటు రంగాన్ని కూడా వినియోగిస్తున్నట్లు 1964 లో రు 230 కోట్ల విలువగల సామగ్రిని కొనుగోలు చేసినట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

అహోబిలంలో గోపురాల పునర్నిర్మాణం

లక్ష రూపాయల పథకం

మద్రాస్, ఫిబ్రవరి 3: లక్ష రూపాయల ఖర్చుతో అహోబిలంలో గోపురాల నిర్మాణమునకు ఒక పెద్ద పథకము అమలు జరుగుతున్నట్లు శ్రీ అహోబిలమఠము జియర్ జగద్గురు శ్రీ అళగైసింగార్ తెలియజేశారు.

దేవస్థానములో పనిచేసే 38 శాఖలున్నట్లు నిధులు సక్రమంగా వినియోగపరుచుకున్నట్లు చెప్పారు. మఠము విశిష్టాద్వైతమును ప్రచారము చేస్తున్నదని, 'దివ్యసంహిత' అనే పత్రికకూడా నడుపుతున్నట్లు ఆయన చెప్పారు.

కట్నాలు కోరడము మహా పాపమని, వాస్తవానికి వరుడే వధువుకు వెలకట్టిన కన్యాశుల్కమను ఇవ్వాలని మఠాధిపతి అన్నారు.

తోళ్ల పరిశోధన ప్రయోగశాల కృషి

మద్రాసు, ఫిబ్రవరి 1: స్థానిక "తోళ్ల పరిశోధన ప్రయోగశాల (డబ్లాటరీ)" తోళ్ల పరిశ్రమకు సలువైన కృషి చేసినదని శ్రీ వి. ఎం. ఎం. మురుగప్పచెట్టియార్ ప్రసంగించారు.

భారత తోళ్ల, లోహపనుల ప్రదర్శన లోపు, వ్యాధి పరిహారాలలో పాల్గొన్న ప్రదర్శనలు నెలరోజులు లేటైనందు చేసిన సందర్భంగా "సెంట్రల్ లెదర్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్"లో ఇటీవల జరిగిన మార్పులు గురించి శ్రీ మురుగప్పచెట్టియార్ ఇంకా యిలా అన్నారు: మద్రాసు తోళ్ల పరిశ్రమకు పుట్టినిల్లు. ఇప్పుడు 'లెదర్‌పార్కు' పరిశ్రమ ఏర్పడింది. ఇందులోకు పరిశ్రమకుంటున్న తోలు తుక్కులను పిండిగాంచుకుంటూ విలువైన పదార్థాలను ఆర్జించింది.

తోళ్ల పరిశ్రమలో సాంకేతిక శాస్త్ర విజ్ఞానాన్ని పరిశోధించి సదస్సులు జరుపడం తోళ్ల పరిశ్రమకు ఎక్కువ దోహదం చేసినట్లు అవుతుంది. మన దేశంలో శాస్త్రజ్ఞానికి పారిశ్రామికవేత్తకు విడ్డూరపు సన్నిహితత్వములేదు" అటుల పోటీలోను తదితర పోటీలతోకు గెలుపొందిన పాటశాలల విద్యార్థులకు తోఁఫతో చేసిన 'సీల్డు'లను శ్రీ మురుగప్పచెట్టియార్ బహూకరించారు. అంతకుముందు శ్రీ జె.ఆర్. నికల్సన్ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. ఏ. రత్నస్వామి వివిధ పోటీలలో గెలుపొందినవారి పేర్లు చదివారు. శ్రీయుతులు కె. వి. వైద్యలింగమ్, డా. డి. రామస్వామి, పి. ఎస్. వెంకటాచలంగార్లుకూడా ఆనవ్య సందర్భం. శ్రీ ఎస్. ఎస్. మణి వందనసమర్పణ చేశారు. వక్తలంతా తోళ్ల ప్రదర్శన విజయవంతంగా జరిగినదని ప్రకటించారు.

చౌకధర దుకాణాలు

మద్రాస్, ఫిబ్రవరి 3: రాష్ట్రంలో ఏ ప్రజలకు బియ్యాన్ని పరిశోధిస్తున్న 500 ల చౌకధర దుకాణాలు ఇంకో వెయ్యిలు కొనసాగుతాయి. మొదట్లో మద్రాస్ ప్రభుత్వము జనవరి 31 వరకేనని నిర్వహణను మంజూరు చేసివున్నారు. పనిలో 100 దుకాణాలు ఎగరముల్లో వున్నాయి.

నిర్వహంధ శాఖద్వారా జనవరి ఆఖరువరకు 2800 టన్నులు సేకరించబడినట్లు అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది. ప్రాంతీయ ఆహార సహాయదారులు దక్షిణాది రాష్ట్రాలలో సేకరణ ధరకు పెంచే విషయం పరిశీలించవచ్చును.

కో ఆపరేటివు టాక్సీలు

మద్రాస్, ఫిబ్రవరి 4: సహకార పద్ధతి ద్వారా నిర్వహించబడే 8 టాక్సీలు నిన్న సాయంత్రం నుండి నగరములో తిరగడము ప్రారంభించాయి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ద్రయువరు శ్రీ కాంలకు కారు తాళము అందజేసి ప్రారంభోత్సవము చేశారు. సహకారశాఖ మంత్రి శ్రీ యస్. ఎస్. ఎస్. సుబ్రమణియర్ అధ్యక్షత వహించారు. ఇల్లాంటి యత్నము ఇదే ప్రథమం.

భారత వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు

మద్రాస్, ఫిబ్రవరి 3: కలకత్తా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ కె. పి. గోయంకా 1864–65 సంవత్సరానికి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నికైనారు.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 4:

వెండి కిలోగ్రాం	రు. 266.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	2.70

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 182.00.

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా) రు. 28.25

అముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు రు. 146

వేరుశెనగ కాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు వంట	రు. 75–00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వింట్ యం. యస్.	రు. 50.00
ఆరోడ్	రు. 48.00
రాజా	రు. 48.50

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 3. పార్వి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి.

ప్రారంభం ధర	34 10
ముగింపు ధర	34 05

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, ఫిబ్రవరి 6

హైదరాబాద్–ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6–30 సుప్రభాతం 6–45 భక్తిరంజని 6–55 సూక్తి ముక్తావళి 7–15 ఈ మాసపు పాట 7–20 సంగీత శిక్షణ, (హిందీ) 7–30 లలిత సంగీతం 7–45 ఎ. కె. కమలమ్మాళ్ 8–15 విజయవాడ వికె 9–00 వాతావరణసూచన.

మ॥ 11–40 మాధ్యమిక పాఠశాలలకు 12–10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12–30 కార్మికుల కార్యక్రమం 1–00 స్త్రీలకు (ఉర్దూ) 1–30 లలిత సంగీతం 1–40 హిం. వా. 2–00 బి వికె.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6–05 (హిం. వా. 6–15 వస్తుతాంశం 6–20 ఉర్దూలో కార్యక్రమము 7–15 మరాఠీ శ్రోతలకు 7–30 బి వికె 7–45 రాగం, తానం, పల్లవి 8–30 (ఢిల్లీనుండి రిలే) 8–40 విరామ సంగీతం 8–45 థిన్‌సేన్ జోషి 8–55 ఆం. ప్రసంగం 9–15 ఉ. వా. 9–30 అఖిలభారత రూపక కార్యక్రమం 10–00 మల్లిఖార్జున్ మన్సూర్: ఖయాల్ 10–35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోహెర్ట్స్)

విశాఖపట్నం

322.6 మీటర్లు (930 కిలోహెర్ట్స్)

సా. 6–00 నుండి రాత్రి 9–30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6–30 ఎ వికె 7–45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8–00 ఎ వికె 9–00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 10–40 ఎ వికె 12–10 టి. వి. సు బ్రహ్మణ్య శాస్త్రి 12–30 ఎ వికె 1–00 ఎ. కె. కమలమ్మాళ్ 1–30 ఎ. వికె. 2–00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6–00 ఎ వికె 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–15 గ్రామస్థుల కార్యక్రమం 7–30 చిన్న నీటివనరులు ప్రసంగం 7–40 విరామ సంగీతం 7–45 ఎ వికె 8–45 లలిత సంగీతం: 8–55 ఎ వికె 9–15 ఆం. ప్

సమన్వయలోపమే లేనిదే అధికోత్పత్తి అసాధ్యం

ఇప్పటి లోపాలపై స్వరణ్‌సింగ్ వ్యాఖ్య : రాష్ట్రాల వ్యవసాయశాఖలపట్ల అలక్ష్యంపై విమర్శ

ఎర్నాకులం, ఫిబ్రవరి 3: ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయం తగినంతగా లేకపోవడం, వివిధస్థాయిలలో సమైక్యకృషికి యంత్రాంగాలు లేకపోవడం వ్యవసాయోత్పత్తి పథకాల అమలులో ప్రధానమైన లోపాలని గత కొంది సంవత్సరాల అనుభవం బట్టి తెలుస్తున్నట్లు కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రాల వ్యవసాయ శాఖలపట్ల చాలా కాలంగా అలక్ష్యం వహిస్తున్నారని, తగినంత వరిగణనవాటికి వుండడంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో వివిధవనస్పతుల వివిధ స్థాయిలలో వేటికవి సమన్వయంలేకుండా పనిచేసే దానికంటే సమగ్ర, సమన్వయకృషితో మరింత శీఘ్రంగా మరింత అధికంగా ఫలితాలు సాధించ వీలవుతుందనే అభిప్రాయాన్ని కూడా ఆయన వ్రకటించారు.

దక్షిణమండల వ్యవసాయోత్పత్తి కార్యక్రమాల పరిశీలనమహాసభలో శ్రీ స్వరణ్ సింగ్ మాట్లాడుతూ పరిసాగుచేసే భూమి అధికంగా వున్నందునను, ఎక్కువప్రాంతంలో వర్షస్థితి వరిగావుండగలందునను, సాంద్రవ్యవసాయపద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తికై ఇతోధికం వెచ్చింపవలుచుండన్నారు.

ఒక దశాబ్దంగా దక్షిణరాష్ట్రాలలో ఆహారోత్పత్తి శీఘ్రంగా అధికమై వసారుప్రాంతం తగినంత హెచ్చుగాలేదని, అందుకు అవకాశం పరిమితమని రెండువంటలుచేయడం మాత్రం జరిగిందని చెప్పారు, రసాయనికపు ఎరువులు, ఇతర మెరవ ఎరువులు, ఫేలిరకం విత్తనాలు మొదలైనవాటి సంపిణీలో లోటుపాట్లు తొలగించాలని, కర్ణాటకులకు పథకాలలో తగినంత బుణం సమకూరేందుకు వనతులు కలుగజేయాలని వాక్రుపడ్డారు.

ముఖ్యమంత్రులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోనివ్యవసాయం ఇరిగేషన్, సహకార శాఖల మంత్రులుమహాసభలోపాల్గొంటున్నారు కేంద్ర ఆహార, వ్యవసాయ, సమాజవికాస, సహకార, విద్యుచ్ఛక్తి శాఖల ఉన్నత అధికారులు, ప్లానింగ్ కమిషన్‌కు చెందిన ఉన్నతాధికారులు, ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాసు, కేరళ ఉన్నతాధికారులు కూడా మహాసభలో పాల్గొంటున్నారు.

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన మరింత ముఖ్యమైన, అవసరమైన సమస్యలు ప్రాంతీయ మహాసభలో చర్చించాలని, ముఖ్యమంత్రులు, ఆయాశాఖల మంత్రులు వాటిలో పాల్గొనాలని నిర్ణయం జరిగినట్లు సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

వ్యవసాయోత్పత్తి ఆశించినంతగా జరగకపోవటమూ ఈ నేడు, మరి రెండు సంవత్సరాలూ ఉత్పత్తిని ఇతోధికం చెయ్యక పోయినట్లయితే ఆహారధాన్యాలు, పత్తి, నూనె గింజలు ఉత్పత్తిలో తృటియ్రవణాళిక లక్ష్యాలు నెరవేరకపోయే ప్రమాదం కలదన్నారు. అవసరాలకుమించి వ్యవసాయోత్పత్తి జరగకపోతే పారిశ్రామికాభ్యున్నతి కూడా సాధ్యంకాదంటూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభ్యున్నతి ఒకదానిపై మరొకటి ఆధారపడి వున్నదన్నారు.

భారతదేశంలోని 630 లక్షల వ్యవసాయ కుటుంబాలలో సాధారణ సంతుకంటె కొంచెం హెచ్చు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూర్, కేరళలో కూడిన దక్షిణప్రాంతంలో నివసిస్తున్నవి. సాగుచేయబడుతున్న భూమిలో ఆంధ్రప్రదేశ్‌లో పదింట తొమ్మిదివంతులలో వరిసేస్తున్నారు. మద్రాసు రాష్ట్రంలోను అంతే. కేరళ, మైసూర్‌లలో పదింట దాదాపు ఐదు వంతులలో వరిసేస్తున్నారు. దేశం మొత్తంపై సగటు వంటను చూచినట్లయితే ఈ దక్షిణ ప్రాంతంలోనే హెచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం మిగులు చాలా హెచ్చు, కేరళ కొంతప్రాంతం వెన్నరవ్యత్రిలో కొద్దిపాటి మిగులు కానవస్తుంది. మైసూర్‌లో బియ్యం కొంత స్వల్పం.

ఆంధ్రప్రదేశ్‌లోను, కేరళలోను ఆహారోత్పత్తి పెరుగుదల జనాభా పెరుగుదలకంటె తక్కువ. వెన్నరవ్యత్రిలో ఆహారోత్పత్తిలో వృద్ధి జనాభా పెరుగుదలకంటె హెచ్చుగా వుంటలకు మించివున్నది.

వెన్నరవ్యత్రిలో సాధించిన అభివృద్ధిని కేంద్ర మంత్రి కీర్తించి గ్రామాలకు విద్యుచ్ఛక్తి వసతులు విస్తరించేయాలని, వ్యవసాయోత్పత్తి వృద్ధికి విద్యుచ్ఛక్తి పరియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు.

దక్షిణప్రాంతం బియ్యంవిషయంలో స్వయం సమృద్ధంగా వున్నదనే చెప్పవచ్చునని, అయితే వర్షాధినములలో మటుకు కొంత వున్నదని చెప్పారు. ఇప్పట శాకాహారులసంఖ్య అధికమని, వర్షాధినములు ఇతర ప్రాంతాలనుంచి తెచ్చుకొనడం జరుగుతున్నదని, బియ్యం ఉత్పత్తి పెరిగినా ఆహారంవిషయంలో ఈ ప్రాంతం స్వయంసమృద్ధం కాలేదని వాక్రుపడ్డారు.

వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలపట్ల స్థిరంగా శ్రద్ధాసక్తులు చూపడం హర్షదాయకమన్నారు.

సమావేశంలో పాల్గొన్నవారిలో కీలకవ్యక్తులు కొందరు:

డాక్టర్ కె. ఎల్. రావు (కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి), శ్రీ బి. ఎస్. మూర్తి (కేంద్ర సమాజవికాస; సహకారశాఖ ఉపమంత్రి), డాక్టర్ రామసుబ్బాసింగ్, శ్రీ పి. ఎస్. రావు; శ్రీ పి. బ్రహ్మానందరెడ్డి (ఆంధ్ర వ్యవసాయ శాఖామంత్రి), శ్రీ ఎస్. భక్తవత్సలం, శ్రీ పి. శక్కన్, శ్రీ పి. రామయ్య, శ్రీ ఎస్. ఎస్. మదన్, శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ నారాయణగౌడ్, శ్రీ ఆర్. శంకర్, శ్రీ ఐ. పి. పిలప్.

పాక్, భారత్‌లలో మతసామరస్యం స్థాపన

భారత ప్రభుత్వ దృఢ సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: పాకిస్తాన్ భారత దేశంలో మతసామరస్యం సాధించటానికి భారత ప్రభుత్వం పాక్ ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన, ఉపయోగకరమైన సూచనలు చేస్తూనే ఉంటుందని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

మతసామరస్యం నెలకొల్పటానికి సాధన విధానాలు అన్వేషించేందుకు ఉభయ దేశాల హోం మంత్రులు వెంటనే కలుసుకోవాలని భారత ప్రభుత్వం ఈమధ్య మళ్ళీ చేసిన సూచనను పాక్ ప్రభుత్వం తిరస్కరించిందన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ ఈ ప్రతినిధి ఇంకా ఇట్లా అన్నారు:

గూర్చు పాకిస్తాన్‌నుంచి భారత దేశంలోకి వాటుగా జొరబడుతున్న ముస్లిముల సమస్య ప్రధానమైనదిగా తాను ఎంచుతున్నట్లు పాక్ ప్రభుత్వం మొన్న 1 న తేదీన కరాచీలోని భారత డిప్యూటీ హైకమిషనరుకు అందజేసిన లేఖలో తెలియజేసింది.

గతవారం ఢిల్లీలో పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనరుకు అందజేసిన జాబులో, హోం మంత్రులు సమావేశమై కొంత పని జరిగిన మీదట ఆ సమస్యపై మంత్రతింపులకు తాను సిద్ధమేనని భారత ప్రభుత్వం తెలిపేఉంది. తూర్పు సరిహద్దులలో ఆటూ, ఇటూ జొరబడుతున్న పారి సమస్యపై రెండు దేశాల మధ్య మంత్రతింపులు ఏ విధంగా జరగాలో హోం మంత్రులు చర్చించవచ్చునని కూడా భారత్ సూచించింది. అసలు ఈ విషయమై ముందు అధికారుల స్థాయి సమావేశం, దరిమిలాను మంత్రుల స్థాయి సమావేశం జరగాలని భారతు దివరకే అంగీకరించి ఉంది. ఆ సమయంలోనే పాకిస్తాన్ ఉద్రిక్తతను సృష్టించటానికి వివిధ చర్యలు తీసుకున్నది ఆ వాతావరణంలో సంప్రతింపులు జరగటంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదని భావించటమైనది.

గఫార్‌ఖాన్‌కు గ్రామ నిర్బంధం

కోర్టులో సవాలుకు ఆలోచన

రావల్‌పిండి, ఫిబ్రవరి 3: ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను స్వగ్రామమైన 'మష్హద్‌నరి' నరిహద్దులదాటి పోరాదని, ఒక సంవత్సరం దాకా ఎటువంటి బహిరంగ ప్రకటనలు చేయరాదని ప్రభుత్వం శాసించినట్లు పెషావర్‌లోని నేషనల్ అవామాపార్టీ ప్రతినిధి ఒకరు అన్నట్లు స్థానిక ఉర్దూ పత్రికలు వ్రాశాయి.

ఈ ఉత్తర్వును వెళ్ళిన పాకిస్తాన్ ప్రభుత్వము జారీచేసిందని, దానిని కోర్టులో సవాలు చేయడం జరుగుతుందని గూడా ఆ ప్రతినిధి చెప్పినట్లు ఆ పత్రికలు ప్రకటించాయి.

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను ప్రభుత్వం 5 రోజులక్రిందట విడుదలచేసింది.

రెండు విభాగాలతో రాష్ట్రనిఘా సంఘం

యు. పి. నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: నివారణదర్యాప్తు అనే రెండు విభాగాలతో రాష్ట్రనిఘా సంఘాన్ని నియమించటానికి యు. పి. మంత్రివర్గం నేడు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

పేర్లరు లంచగొండితనం కేసులకు సంబంధించినంతవరకు ఈ రెండు విభాగాలు దేనికి మట్టుకు అదేరీతిగా వ్యవహరిస్తుంది. అయితే మొత్తం విధానానికి సంబంధించిన విషయాలు పేరరోపణలు పరిశీలించటం వంటివి. నివేదికలు, లెక్కలను కోరుతూ అవిధి నిర్మూలనకు తీసుకునే వ్యవహారపద్ధతి, వీటా రాష్ట్రశాసన సభకు సమర్పించే ఒక నివేదిక ముసాయిదాను తయారుచేయటంవంటి విషయాం పరిశీలనకు ఈ రెండూ ఒకేసంఘంగా కలిసి సమావేశ మవుతాయి.

ఇటీవల టాంగనీకాలో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం అధ్యక్షుడు శ్రీ జూలియస్ నైరేరీ దార్-ఎస్-సలామ్ వీధులలో కిరుగుతున్న దృశ్యం. అక్కడ ఇప్పుడు పరిస్థితి మామూలు స్థాయికి వచ్చిందని అయన అన్నారు. (యు. పి. ఐ.)

పారిశ్రామిక కార్మికులకు కనీస సౌకర్యాలు

"ఆర్. వి. నగర్" ప్రారంభోత్సవంలో గిరి, కామరాజ్‌ల ఉద్ఘాటన

మదరాసు, ఫిబ్రవరి 4: సింప్సన్ కంపెనీ; తదనుబంధ సంస్థల కార్మిక యూనియన్ వారు నగరానికి పిడెనిమిది మైళ్ళు దూరంలో కొడుంగైయూర్‌వద్ద పారిశ్రామిక గృహనిర్మాణ పథకంక్రింద 6 ఎకరాల స్థలంలో నిర్మించిన కార్మికవాడ "ఆర్. వి. నగర్"కు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరుపుతూ, కార్మికులకు గృహ వసతి ఏర్పడ్డందుకు హర్షం వ్రకటించారు. ఈ వాడకు శ్రీ ఆర్. వెంకట్రామన్ పేరు పెట్టటం తనకు మరింత సంతోషకరమైన విషయమన్నారు.

'సింప్సన్' కార్మికులకు శ్రీ వెంకట్రామన్ చేసిన సేవను ఆయన కొనియాడారు. కార్మికులకు గృహవసతి కల్పించవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ, ఎన్ని పనుపాయాలున్నా ఉండటానికి సరియైన నివాసమనేది లేనప్పుడు పనివారికి మఖము శాంతి ఉండదనీ, పలువురు గృహవసతి పరిగాలేక ఏ సినిమాకో వెళ్ళి కాలక్షేపం చేస్తున్న వందల్లాలు చాలా ఉన్నాయనీ ఆయన తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షునికి పెక్కు సన్మానాలు పూలమాలలు వేశారు. గుట్టగా పేరుకున్న ఈ దండలు శ్రీ కామరాజను గూడా మరుగువరచాయి. ఈ ఉత్సవానికి హాజరైన రాష్ట్ర సహకార శాఖమంత్రి శ్రీ ఎస్. ఎస్. ఎస్. మన్నాడియార్ మాట్లాడుతూ, శ్రీ కామరాజను ఇక్కడ జరుగుతున్న పత్కార్యాన్ని చూస్తుంటే భువనేశ్వర్ కాంగ్రెసుకు వెళ్ళినట్టుండి ఆంధ్రలో స్టేషన్ స్టేషన్‌లోను ఆయనకు లభించిన అపూర్వసన్మానం జ్ఞాపకానికి వస్తున్నదన్నారు.

ఈ సందర్భంలో ఆర్.వి. నగర్‌నుకాంగ్రెస్ పతాకంలోను, రంగు రంగుల బెలూన్లు తోరణాలలోను విద్యుద్దీపాలతోను మనోహరంగా అలంకరించారు.

శ్రీ గిరి ప్రసంగం

ఇదే సందర్భంలో సెంబియంలోని సింప్సన్ కంపెనీవద్ద ఇంతకుముందు జరిగిన సభకు కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహిస్తూ, కేవలం వేతనాలు హెచ్చించటంవల్ల కార్మికులకు సౌఖ్యం లభించదనీ, గృహ వసతిలాంటి సరిలయిన సదుపాయాలు వారికి కల్పించవలసి ఉంటుందని అన్నారు.

కార్మికులు తమ వాయకత్వాన్ని విస్మరించరాదంటూ ప్రముఖ కార్మిక నాయకుడు స్వర్గీయ శ్రీ ఎస్. గురుస్వామి కుటుంబానికి ఉదారంగా సహాయం చేయవలసి పదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

సుమారు 25 సంవత్సరాల క్రిందట తాను మద్రాసు కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ పారిశ్రామిక గృహనిర్మాణ శిక్షణ కార్యాచరణను ఉత్పన్నించి ఉన్నానని, ఈ పథకంక్రింద కార్మికులకు గృహవసతి కల్పిస్తున్నందుకు తా నెంతో ఆనందిస్తున్నానని ఆయన చెప్పారు.

శ్రీ కామరాజ్‌ను ఆత్యుత్తమ శ్రేణికి చెందిన సౌమిలిస్టుగా శ్రీ గిరి అభివర్ణించారు.

కార్మికుల స్థితి గతులు ఇంకా అభివృద్ధి చెందవలసి ఉన్నదన్నారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ గురుమూర్తి మాట్లాడుతూ, 250 గృహాలు నిర్మించాలని మొదట్లో అనుకున్నప్పటికీ, అత్యవసర పరిస్థితి మూలంగా బుణాలు, సబ్సిడీలు నిలిపి వేయబడటంవల్ల 45 మాత్రం కట్టగలిగామన్నారు.

ఈ గృహ నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లు, తదితర పనివారలకు శ్రీ కామరాజ పారితోషికాలు బహూకరించారు. సభకు స్త్రీలు, పిల్లలంతో సహా దాదాపు మూడువేల మంది జనం హాజరైనారు.

పారిశ్రామికకార్మికులలో నిరక్షరాస్యత తొలగింపు

శ్రీ రావు వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అర్థికాభివృద్ధి దేశవ్యాప్తం కావటానికి పారిశ్రామిక కార్మికులలో నిరక్షరాస్యతను తొలగించడం అవసరమని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు రావు నే డిక్కడ వివరించారు.

ప్రణాళికా సంఘం పారిశ్రామిక కార్మికుల మధ్య నిరక్షరాస్యత ను తొలగించటానికి ఒక సంస్థను నియమించింది. దానిని శ్రీ రావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సమస్య పరిమాణం ఎంతటిదో సంఘం కనుగొనాలని శ్రీ రావు కోరారు. దీనిలో శాస్త్రీయమైన పరిశీలన జరిపితే ఈ సమస్యను అదుపులోకి తేవటం సాధ్యమవుతుందనే ఆశను ఆయన వ్యక్తం చేశారు.

ప్రారంభంలో సంఘం సమస్యనైతే పరిశ్రమకు మాత్రమే తన పనిని పరిమితం చేయాలని ఆయన సూచించారు.

కీ॥ శే॥ గొట్టిపాటి వెంకటప్పయ్యగారు

విజయవాడ, ఫిబ్రవరి 1: శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణరావుగారి మామగారు శ్రీ గొట్టిపాటి వెంకటప్పయ్యగారు జనవరి 27 న తేదీన వరంగల్లుజిల్లా పరకాలలో స్వర్గస్థులైనారు. వీరి వయస్సు దాదాపు 75 సిర్లు. (ఒ. వి.)

బర్మాలోకి 2 లక్షల మంది పాకిస్తానీల అక్రమ ప్రవేశం

కరాచీ మొండి వైఖరిపై రంగూన్ పత్రికల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: తూర్పుపాకిస్తాన్ నుంచి ప్రవాహంలాగ ముస్లింలు వచ్చి పడుతూండటంవల్ల ఏర్పడుతున్న తీవ్రసమస్యపట్ల బర్మా వార్తాపత్రికలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఈ కాందిశీకులను తన పౌరులుగా గుర్తించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరిస్తోంది.

పాకిస్తానీ ప్రభుత్వం చూపుతున్న మొండి తనం మూలంగా, బర్మాప్రభుత్వం, పాకిస్తాన్ నుంచి వలసవచ్చిన రెండు లక్షలమంది కాందిశీకులలో పెక్కుమందిని అక్యాబ్ జిల్లాలో ఉంచి పోషించవలసి వస్తోందని రంగూన్ దినపత్రిక ఒక్క పేర్కొన్నది.

పాకిస్తానీలను తూర్పు పాకిస్తాన్‌లోనివారి ఇళ్లనుంచి లేవదీసి, నరుగు పొరుగునవున్న భారత, బర్మాదేశాలలోకి తరిమివేయడానికి అవసరించబడుతున్న పద్ధతులలో గల సామ్యాన్ని తెల్పుతూ ఆ పత్రిక వ్యాఖ్యాత ఉయన్‌గన్ ఇలా వ్రాశాడు: బర్మాలోకి పాకిస్తానీలు అక్రమంగా రావటం, భారతదేశంలోకి పాకిస్తానీ అక్రమ ప్రవేశంలా ఉత్తరోత్తరా ఒక సమస్యగా పరిణమించవచ్చు. వీరు అస్సాం, త్రిపుర, పశ్చిమబెంగాల్ ప్రాంతాలలోకి తరలివెళ్లారు. అదిలో వ్యవసాయకూలీలుగా వచ్చినా, భూస్వాములుగాను, వర్తకులుగాను మారడానికి ప్రయత్నించి స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు."

"ఉభయ దేశాలమధ్య ఇరుగు పొరుగు సంబంధాలు సవ్యంగా సాగిపోవడానికి అంతరాయం కలిగిస్తున్న" ఈ సమస్యను శీఘ్రంగా పరిష్కరించుకోవాలని బర్మీస్‌భాషలో వెలువడే "వాన్‌గార్డ్" అనే దినపత్రిక సూచించింది.

బర్మాలోకి పాకిస్తానీల అక్రమ ప్రవేశానికి గల కారణాలను వివరిస్తూ, బర్మా ఇంగ్లీషు దినపత్రిక "గార్డియన్" ఇలా వ్రాసింది. "తూర్పు పాకిస్తాన్‌లో జనాభా పెరుగుదల పత్తిడిమూలంగానే, ఆ పాకిస్తానీ విభాగం తన అదనపు జనాభాను అన్నివైపులకు పంపుతున్నదన్న విషయం అంతా ఎరుగుదుదే.

తూర్పుపాకిస్తాన్‌లో కొన్నిఏళ్లుగా కరువు

రంగూన్, ఫిబ్రవరి 3: తూర్పుపాకిస్తాన్ నుంచి 60 మంది బర్మా కాందిశీకులు ఎట్టి అవ్వాదనలేని ఒక పడవమీద 48 గంటల పాటు సముద్రప్రయాణం చేసి, ఆల్‌యాబ్ చేరుకున్నారు. వీరిలో 10 మంది వాడ్డలిత పులుకూడా ఉన్నారు.

ప్రయాణంలో తాము అకలి, దప్పికల మూలంగా బాధపడవలసివచ్చిందనీ, మొదటి రోజున పెద్దపెద్దఅలల తాకిడికి తమ పడవలో వున్న కొద్దిపాటి ఆహారం కొట్టుకొనిపోయిందనీ వారు చెప్పారు.

తూర్పుపాకిస్తాన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా గాలివానలు, వరదలుమూలంగా పంటలు దెబ్బతినిపోయాయని వారు తెల్పారు.

సహాయం కోరితే స్థానిక పాకిస్తానీ అధికారులు నిర్లిప్తంగా ఊరుకున్నారనీ, అధికారులు విక్రయించిన ఆహారం తమకు చాలలేదనీ వారు వివరించారు.

ఆఖరికి పాకిస్తాన్‌నుంచి మా మాలుగా బయటపడటంకూడా దుస్సాధ్యమైపోయిందనీ. పోలీసు అధికారులకు లంచాలు ఇచ్చి, రహస్యంగా తప్పించుకురావలసి వచ్చిందనీ చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికి దేశంలోని వివిధప్రాంతాలనుంచి ఢిల్లీ వచ్చిన గిరిజన నాయకులు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు, అరక్‌లోని లే ప్రాంతంనుంచివచ్చిన శ్రీమతి జిగ్మత్ అంగ్‌మో శ్రీ చవాన్‌కు ఒక కానుక సమర్పిస్తున్న దృశ్యం.

నెహ్రూ పాలనంటే ప్రజకు మోహం మొత్తింది

రంగా విమర్శ: పదవినుంచి తప్పుకోవడం మంచిదని కామత్ సలహా

బెంగుళూరు, ఫిబ్రవరి 3: నిన్న ఇచ్చట జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ రంగా, ప్రధాని నెహ్రూ అధికారంలోంచి తొలగడం మంచిదని, "ఆయన పరిపాలన" అంటే దేశానికి ముఖం మొత్తిపోయిందని ఉద్ఘాటించారు.

ఈమహాసభకు మహారాణి గాయత్రీదేవి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజగోపాలాచారి రాజా ఆనంద్‌చంద్ ప్రసంగించారు. మహారాణి గాయత్రీదేవి తమ ప్రసంగంలో మండిపోతున్న ధరలను గురించి, పెరిగిపోతున్న జీవనవ్యయాన్నిగూర్చి మాట్లాడారు. గృహిణులంతా ఐక్యమత్యంతో ఈ పెరుగుదలకు వ్యతిరేకంగాఉద్యమాన్ని ప్రారంభించాలనిగూడా ఆమె సూచించారు. ఆడవాళ్లంతా కలసి ధరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీస్తే, అప్పుడు ప్రభుత్వం సరియైన మార్గంలోకి వస్తుందని అన్నారు.

దేశంలో కాంగ్రెస్ స్థానాన్ని ఆక్రమించుకొని అధికారంలోకి రాగల్గింది ఒక్క స్వతంత్ర పార్టీయేనని, కాంగ్రెస్ ఇప్పుడు పూర్తిగా వెడిపోయిందని ఆమె విశదంచేశారు.

దేశంలో పరిస్థితులు బాగా పెడ్డైపోతున్నాయని, ఇట్లాగే ఇది కొనసాగితే ప్రజాస్వామ్యం దెబ్బతిని, నియంతృత్వం వస్తుందని రాజా ఆనంద్‌చంద్ హెచ్చరించారు.

నెహ్రూకు కామత్ సలహా

ఇచ్చట నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ కామత్ ప్రధాన మంత్రికి ఒక సలహా ఇచ్చారు. తన మేలును, దేశంమేలును ఆలోచించి, వస్తుతం తమపుంటున్న పదవినుంచి తొగతెంపులు చేసుకోవడం మంచిదని ఆయన ప్రధాన మంత్రికి సూచించారు అంతేగాక కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీని కొత్త నాయకుణ్ణి ఎన్నుకోవలసిందిగా గూడా ఆయన కోరడం జరుగుతున్నారు.

'అప్పుడు శ్రీ నెహ్రూ కాంగ్రెస్‌కు సలహా దారుడుగా పనిచేస్తూ వుండవచ్చు. ఇట్లాచేస్తే ఆయన ఆరోగ్యంగూడా బాగుపడుతుంది" అని శ్రీ కామత్ అన్నారు.

సుప్రీంకోర్టు జడ్జిగా సిక్రీ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: సంకాల్ అడ్వకేట్-జనరల్ శ్రీ ఎస్. ఎం. సిక్రీ నేడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారంచేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగాడ్కర్ ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించారు.

ఏర్ కింగ్ ట్రాన్సిస్టర్

జపాన్‌లో తయారైన పాకెట్ రేడియో, పెద్ద రేడియోల పనిచేయును. అన్ని ట్రాన్ సిస్టర్లు, లౌడ్‌స్పీకర్లు గ్యారంటీగలవి. జపాన్‌లో తయారైనవి. మీరు కోరిన చోటలో సంగీతం, వార్తలు వినవచ్చును. స్థానికంగా ప్రపంచంలోని ప్రతి స్టేషను వినగలదు. నిమిషంలో నిద్దంగా పనిచేయబడును. బ్యాటరీలతో పనిచేయును. అనువైనది. అందమైనది. తేలికైనది. పొడుకేసుకొని చిన్నది. 3 నంబరు గ్యారంటీ సిలక్రోకం నెం. AM 55 ధర రు. 45/50 VPP పార్సిలు రు. 4/- రేడియో లోలుకేసు రు. 5/-

Add: INDOJAP ARTS(AP49)
P. O. Box 1248 - DELHI-6.

కెమిస్టులకు మరియు డీలర్లకు మాత్రము

ప్రత్యేక శీతకాల బహుమతి పథకం

ప్రఖ్యాత

జాండువాండుత్పత్తులు

(టానిక్కులు & ఇంటి వైద్యములు)

పూర్తి వివరములకు వ్రాయండి.
మా చీఫ్ ఏరియా స్థానికస్థుంతుగాని లేక

జాండు ఫార్మస్యూటికల్స్ వర్క్సు లిమిటెడ్
గోఖలే రోడ్ నార్త్, బొంబాయి-28.

Z.W.G.S.

బస్ ఆపరేటర్లకు ఒక సదవకాశము

అమ్మకము

1958 ఆల్ట్వాటు రిజిస్ట్రేషన్-165 W. B-పార్గో పార్వర్డు కంట్రోల్-మన్యువల్ టైప్-38+2 సీట్లు గలది - సెమిబెలూన్-టి. వి. ఎస్. బాడీ-స్పేర్‌బస్‌గా ఉపయోగించబడినది.

	కనీస ధర
పాతయింజను మరియు పాత టైర్లలో	రు. 16,000
సింప్సన్ రి-కండిషన్డ్ ఇంజను, కొత్తగా రి-ట్రెడ్ చేసిన వెనుకటైర్లు, రెండు కొత్తముందరిటైర్లు	రు. 21,000

1958 డిసెంబర్-190 W. B. పార్గో పార్వర్డు కంట్రోల్-టూర్ టైప్-టి. వి. ఎస్ బాడి-35+18 సీట్లుగలది-1963 మేనెలనుండి వుపయోగించబడలేదు.

	కనీస ధర
ప్రస్తుత పరిస్థితిలో	రు. 20,000
రి-కండిషన్డ్ యింజను మరియు 6 క్రొత్త రి-ట్రెడెడ్ టైర్లులో	రు. 25,000

మీరు కొనగోరు ధరలతో మాకు వ్రాయండి.

ది సేల్స్ సర్వీసెస్ & ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్,
నెం. 2 రోడ్, మయూరం, తంజావూరుజిల్లా.

వివాహమైనా తరువాతో పుట్టిల్లు వీడిచి అత్తవారింటికి వెళ్ళడం ఆడపిల్లలకు తప్పదు. అంతవరకు ఆ యింట్లో-పుట్టినింట్లో-అనుభవించిన ఆశ్రయం, రక్షణలను వదలిపెట్టి ఆమె దూరంగా వెళ్ళడం అదే ప్రథమం.

అత్తవారింట్లో ఆమెను ఆదుకునేవారున్నారా? భర్త యిచ్చే రక్షణలో ఆమె భవిష్యత్తేమిటి? ఆవేదనతో ఆవలి గుమ్మంలో అడుగుపెట్టే కూతుర్ని కన్నీరు కార్చే కన్నతల్లి ఓదార్చుతుంది. "ఆనాడు నేనూ అంతులేని ఆవేదన అనుభవించాను. ఈ అప్పగింతల సమయం ఆసన్నమవుతోందని నీవు పుట్టినప్పుడే అనుకొన్నాం. అందుకొరకే పథకాలు వేశాం. దానివల్లనే ఈ వివాహం జరగడం సాధ్యమైంది. అదే నీ పెళ్ళి ఖర్చులకొరకు తీసుకున్న జీవిత భీమా పట్టా. ఇందులోను అందులోను అన్నిటిలోను పొదుపుచేస్తూ వచ్చాను. అదే కొద్దిగా మీ నాన్నగార్కి చేయూతనిచ్చింది".

అవును - జీవిత భీమాలో రెండు ఆశయాలు ఇమిడివున్నాయి కుటుంబాన్ని, మీ భవిష్యత్తును కాపాడుతుంది. వివాహ ఖర్చులు, చదువు ఖర్చు మొదలగు అనేకమైన మీ బాధ్యతల్ని అదే వహిస్తుంది. తగిన విధంగా పథకంవేస్తే జీవిత భీమా తప్పనివరి.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

గంటల పంచాంగం

శ్రీ శోభకృతు సం॥ మాఘ బహుళ అష్టమి

1964 సం॥ ఫిబ్రవరి 5 బుధవారం

బు॥ అష్టమి (పూర్తి); స్వాతి వ. 1-23; వర్జ్యం పా. 7-41 ల 9-29 వ.

బ॥ అష్టమి ఫిబ్రవరి 6 గురువారం

గు॥ అష్టమి ఉ. 7-28; విశాఖ పా. 4-21; వర్జ్యం రా. 8-52 ల 10-40 వ.

ఆంధ్రపత్రిక

ఉరులేయని యొకరించిన పరవర యుత్పత్తియు తన మనంబునకును దా నొరులకు నవి పేయకునికి పరమాయణము పరమధర్మపథములకెల్లన్.

(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ మాఘ బహుళ అష్టమి బుధవారం

శాస్త్రి చర్చలు

కాశ్మీర్ లో మంతనాలు ముగించుకొని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఢిల్లీకి తిరిగి వచ్చారు. అయితే అక్కడ ఆయన జరిపిన మంతనాల లక్ష్యం ఏమిటో ఇంకా పూర్తిగా తెలియరావడం లేదు; ఆయన కాశ్మీర్‌కు సంబంధించిన రాజకీయ వ్యవహారాలను, పరిపాలనా సమస్యలను చర్చించినట్లు స్థూలంగా తెలుస్తున్నది. అయితే, వీటిస్వరూపం ఏమిటో తెలియడం లేదు.

కాని ఒక్క విషయం మాత్రం ఆయన సాధించుకు వచ్చారు. అది పవిత్రకేశం వ్యవహారానికి సంబంధించింది. ఈ వ్యవహారం దేశంలోను, విదేశాలలోను కూడా విపరీతాలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఇది శ్రీ శాస్త్రి కృషి ఫలితంగా పరిష్కారమై పోయింది; ఇది స్వల్పమైన విషయంకాదు.

పోతే, బక్షీ గులాం మహమ్మద్ కాశ్మీర్ ప్రధాని పదవిని వదలిపెట్టి, ఆయన స్థానంలో శ్రీ షాంసుద్దీన్ ప్రధాని అయినప్పటి నుంచి కాశ్మీర్‌లో పరిస్థితులు క్రమంగా విషమిస్తూ వచ్చాయి. కాశ్మీర్ జాతీయపరిషత్తులోను, ప్రభుత్వంలోను కూడా లుకలుకలు అధికమైనాయి. ఈ పరిస్థితులకు బక్షీ కొంతవరకు కారణం అంటున్నవాళ్లు వున్నారు; సాదిక్ మొదలైన వారిమీదకూడా ఇట్టి ఆరోపణలు జరుగుతున్నాయి; పరిపాలనా యంత్రాంగం బలహీన పడిపోయింది. ప్రస్తుత ప్రధాని కేంద్రోద్యోగుల సహాయంకోసం అర్థిస్తున్నారు; కొందరు కాశ్మీర్‌లో మంత్రి వర్గవిస్తరణ జరగాలంటున్నారు. కొందరు అక్కడ రాష్ట్రపతి పరిపాలనను విధించాలంటున్నారు. ఈ పరిస్థితులలో కాశ్మీర్‌కు శ్రీ శాస్త్రి వెళ్లి వచ్చారు. అందువల్ల ఆయన ఈ అన్ని విషయాలమీదా మంతనాలు జరిపి వుండవచ్చు.

కాశ్మీర్ రాష్ట్రం భారత దేశపు ఉత్తర సరిహద్దుల్లోవున్న ప్రధానమైన రాష్ట్రం అనడమే గాక, రెండు విరోధి దేశాలకు అనుకొనివున్న ప్రాంతం కూడా. పైగా పాకిస్తాన్‌తో భారత్‌కు వున్న అన్ని తగాదాలకు ఇది మూలకందం. ఇతర రాజ్యాలకు కూడా ఈ వ్యవహారంలో వున్న ఆసక్తినిబట్టి ఇది ప్రచ్ఛన్న యుద్ధ ప్రధాన శాలకు కొంతగా గురి అవుతూకూడా వస్తున్నది. చైనా దురాక్రమణలో ఎక్కువ నష్టపడి ఈ రాష్ట్రం సరిహద్దులపైనే ఏర్పడింది. ఇన్ని కారణాలవల్ల ఆ రాష్ట్రంలో పరిస్థితులను సత్వరం చక్కబెట్టుకోవలసి వున్నది; అక్కడ ఏ వ్యవహారాన్నీ శ్రుతిమించి పోనీయకూడదు. అందుకని అక్కడి ప్రజాభిమతానికి నచ్చని పనులనుకూడా చేయకూడదు. ఆ కారణంచేత ఆ రాష్ట్రపరిపాలనా విషయాల మార్పు సంగతి ఆలోచించడమే పనికిరాదు. ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగా పటిష్టం చెయ్యాలో ఆలోచించుకోవలసి వుంటుంది. ఒకవిధంగా కాశ్మీర్ వ్యవహారం కత్తిమీద సాము వంటిది. ఇప్పుడు శ్రీ శాస్త్రి ఈ విషయంలో జరిపిన కృషి, చేసుకున్న ఒప్పందాల వివరాలు తెలియకపోయినా ఆయన పత్రికా విలేఖరులతో అన్న మాటలను బట్టి, పరిస్థితి ఆశాజనకంగాను, పరిష్కారానుకూలంగాను వున్నట్లు విదితమవుతున్నది. కాశ్మీర్ ఆంతరంగిక వ్యవహారాలు త్వరలో చక్కబడగలవని, తమ ప్రవర్తనద్వారా పరిస్థితులకు తీవ్రతను ఆపాదిస్తున్న వారు తమ బాధ్యతను గుర్తించి రాష్ట్రక్షేమం కోసం, దేశక్షేమంకోసం తొందరపాటు తగ్గించి విచక్షణతో వ్యవహరించగలరనీ ఆశిస్తున్నాము.

మంచి సూచన

కంట్రోళ్లు, పర్మిట్లు, లైసెన్సుల మూలంగా దేశంలో అవినీతి అధికం అవుతున్నదన్నది ఒకరు చెప్పకుండానే తెలిసే విషయం. దీనిపై రాజాజీవంటి వారు ఎప్పటినుంచో హెచ్చరికలు చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారాన్ని ఎట్లా పరిష్కరించాలో తెలియని స్థితిలో ప్రభుత్వం పడిపోయింది. అవినీతిని నిరోధించడానికి విశ్వప్రయత్నాలు చేస్తూకూడా, దాని జన్మస్థానాలైన ప్రధాన విషయాలను పట్టించుకోకుండా వ్యవహరించడంజరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో రాజాజీ ఒక సూచన చేస్తున్నారు. ఇతర పత్రికలలో తమ పార్టీ కలిసి పనిచేయడానికి ప్రతిపదికగా దీన్ని పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వంకూడా జాగ్రతగాఆలోచించడం మంచిదిగా కన్పిస్తున్నది. ఈ పర్మిట్లు, లైసెన్సులు మంజూరు చేయడం, వాటివ్యవహారాలనుచూస్తూ వుండడం, కంట్రోళ్ళను అమలు పరచడం మొదలైన అన్ని విషయాలను ఒక 'స్వతంత్ర మండలి'కి అప్పగించడం జరుగుతుందన్నదే ఈ సూచన సారాంశం. ఇందులో ఎత్తిచ్చు విషయంగాని, ప్రభుత్వాన్ని న్యాయపరిచేదిగాని ఏమీలేదు. ప్రభుత్వం కూడా పబ్లిక్ రంగంలో పరిశ్రమలు మొదలైనవాటి నిర్వహణకు స్వతంత్ర పాలకవర్గాలను ఏర్పాటు చేస్తూనే వున్నది. జాతీయంచేసిన జీవితబీమా, స్టేట్ బ్యాంకు మొదలైన సంస్థలను కూడా అదేవిధంగా నడిపిస్తున్నది. ప్రతి రాష్ట్రంలోను రోడ్డు రవాణా సంస్థలు ఏర్పడి బస్సులను నడిపిస్తున్నాయి. ఇట్లా ఇన్ని స్వవ్యవహారాలకు సంబంధించి స్వతంత్రంగా పనిచేసే నిర్వహణ సంస్థలు వుండగా, ఈ పర్మిట్లు, లైసెన్సులు, కంట్రోళ్ళు, మొదలైన స్వవ్యవహారాలను కూడాచూస్తూవుండేందుకు ఒక స్వతంత్ర మండలి, లేక, నిర్వహణ సంస్థ వుండడంలో తప్పేమిటి? అటువంటి సంస్థను, లేక, మండలిని ఏర్పాటు చేయడంవల్ల ఇప్పుడు ఈ వ్యవహారాలలో తనిసిష్టున్న లోపాలు, తదితర దురాచారాలు తొలగడానికి, వీటికి సంబంధించిన పరిపాలనా వ్యవహారం సుస్థితం కాపడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాక ప్రభుత్వం ఈ విషయంలో నిర్వహించవలసివస్తున్న పనిభారం కూడాచాలా వరకు తగ్గుతుంది.

సింకియాంగ్‌లో రష్యా 'విద్రోహ' కార్యకలాపాలు

పెకింగ్ రేడియో ఆరోపణ: సోవియట్ నాయకులపై చైనా పత్రికల విమర్శలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 3: చైనా, రష్యాలమధ్య సరిహద్దు సంఘటనలు సృష్టించేందుకు, రష్యానాయకులు సింకియాంగ్ రాష్ట్రంలో విద్రోహ కార్యకలాపాలు సాగిస్తున్నారని పెకింగ్ రేడియో ఆరోపించింది.

చైనా భాషలో ఒక ప్రసంగాన్ని ప్రసారం చేస్తూ, ఈ ఆరోపణకు ఉపపత్తిగా ఆ రేడియో 'ఫీపుల్స్ డెయిలీ', 'రెడ్ ఫ్లాగ్' పత్రికలు నేడు ప్రచురించిన ఒకవ్యాసంలోని భాగాలను ఉదహరించింది. ఆ పత్రికలు ఆ వ్యాసానికి 'సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు—ఈ కాలపు మహా విచ్ఛిన్నకారులు' అనే శీర్షిక పెట్టాయట.

రెండు దేశాల మధ్య తగవులూ, వివాదాలూ వద్దని సోవియట్ నాయకులు చేసిన విజ్ఞప్తి 'దురుద్దేశంతో చేసినదా' అని అని చైనా కమ్యూనిస్టు పార్టీ నేడు వింధించింది. పార్టీ పత్రిక 'పీపుల్స్ డెయిలీ' చివరి పేజీ అంతా, గత పక్షం రోజులలో సోవియట్ రష్యా చేసిన చైనా వ్యతిరేక ప్రచారాన్ని ప్రచురించటానికే వినియోగించింది. సోవియట్ నాయకులయొక్క, వారి సిద్ధాంత విద్రోహ విధానంయొక్క గుట్టు రట్టు చేయబోతున్నట్లు కూడా ఈ పత్రిక ప్రచురించింది.

'పీపుల్స్ డెయిలీ', 'రెడ్ ఫ్లాగ్', 'రష్యా—చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుల మధ్య విభేదాలు ఆరంభం, అభివృద్ధి గురించి వరుసగా వ్యాసాలు ప్రచురిస్తున్నాయి. ఇవి మరొక పెద్ద వ్యాసం ప్రచురించటానికి ఇన్నాళ్ల 'పీపుల్స్ డెయిలీ' ప్రచురించినదే నాంది అయి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

చౌన్‌లై హెచ్చరిక

రష్యా చైనాల మధ్య ఇప్పటి విభేదాలు చూసి అప్పుడే ఎవ్వరూ పొంగిపోరనీ, తుదకు ఇవన్నీ సర్దుబాటు అయి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం మరింత బలిష్ఠం, దృఢం కావటం తథ్యమనీ చైనా ప్రధాని చౌ ఎన్ లై ప్రకటించిన దృశ్యాన్ని అమెరికా అంతటా ప్రజలు బ్రాడ్ కాస్ట్ టెలివిజన్‌లో చూశారు.

శ్రీ ఫెలిక్స్ గ్రీన్ అనే బ్రిటిష్ రచయిత గత డిసెంబరులో శ్రీ చౌతో టెలివిజన్ గోష్ఠి జరిపి ఉన్నారు.

ప్రసంగంలో అన్ని దేశాలతోనూ, అమెరికా సహా, శాంతియుత సహజీవనం నెరపటమే చైనా అభిలాష అని శ్రీ చౌ ఈ గోష్ఠిలో అన్నారు.

చౌ పాక్ పర్యటన

చైనా ప్రధాని చౌ ఎన్ లై పాకిస్తాన్ పర్యటన పూర్వమే నిర్ణయమైన ప్రకారం శనివారం 18 నుంచి జరుగుతుందని పాకిస్తాన్ అధ్యక్షుడు ప్రకటించారు.

శ్రీ చౌ రేపు కరాచీ, రంగూన్ మీదుగా స్వదేశం వెడుతున్నారు. పాక్ పర్యటనకు ఆయన మళ్లీ వస్తారన్నమాట.

సంబల్‌పూర్-టిట్లాగర్ కొత్త రైలుమార్గం

అక్టోబరులో రైళ్ల రాకపోకలు ప్రారంభం

బలంగీర్ (ఒరిస్సా), ఫిబ్రవరి 3: సంబల్‌పూర్, టిట్లాగర్‌ల మధ్య కొత్తగా నిర్మించిన రైలుమార్గాన్ని వచ్చే అక్టోబరులో ప్రయాణికుల రైళ్ళరాకపోకలకు తెరుస్తారని కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ రైలుమార్గం పొడవు 100 మైళ్ళకు పైగా ఉన్నది. వర్షాకాలంలో ఎటుచూసినా పొడయ్యే అగ్నేయ రైల్వేతూర్పు లేవు సర్వీసు రైలుమార్గానికిది ప్రత్యామ్నాయమార్గంగా ఉంటుంది. ఈ ప్రాంతం అటవీ సంపద, లోహం రవాణాకు ఉన్నత సౌకర్యాలు కల్పిస్తుంది.

టిట్లాగర్ ఆగ్నేయ రైల్వేకుచెందిన రాయపూర్—విజయనగరం సెక్షన్‌లోని ముఖ్యమైన స్టేషను.

నెహ్రూతో లాల్ బహదూర్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ప్రత్యేకించి విశాఖపట్నం కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నెహ్రూకలలానికి చెందిన ప్రత్యేక విమానంతో శ్రీనగర్‌నుంచి నేడు ఇక్కడకు వచ్చారు.

కాశ్మీర్ వాయకులతో తాము జరిపిన సమాలోచనను శ్రీ నెహ్రూకు తెలియజేసేందుకు ఆయన విమానాశ్రయంనుంచి నరసరి ప్రధాన మంత్రి భవనానికి వెళ్లారు. శ్రీ శాస్త్రి శ్రీనగర్‌లో జరిపిన మంతనాల వర్తమానానంగానే ముహమ్మద్ ప్రవక్త పవిత్ర అవశేషాన్ని 15 మంది ముస్లిం మతాధికారులకు అప్పగించే నిర్ణయం జరిగింది.

పవిత్ర అవశేషం యదార్థమైనదేనని ముస్లిం మతాధికారులు గుర్తించినవంతటి శ్రీ నెహ్రూకు ఇంతకుముందే తెలియజేయబడింది. తమను కలుసుకోవలసిందిగా శ్రీ శాస్త్రిని కోరుతూ విమానాశ్రయానికి ఆయన ఒక సందేశం పంపారు.

చర్చల సందర్భంలో శ్రీ శాస్త్రి, గత నాలుగురోజులూగా అటు కాశ్మీర్ వాయకులతో ఆ రాష్ట్రం రాజకీయ, పరిపాలనా విషయాలను గూర్చి జరిపిన మంతనాలను శ్రీ నెహ్రూకు వివరించారని తెలుస్తుంది.

విమానాశ్రయంవద్ద శ్రీ శాస్త్రికిస్వాగతం చెప్పినవారిలో కొంతమంది కాశ్మీరీలుకూడా ఉన్నారు. మతాధికారులకు ప్రత్యేక "దీదార్" ఏర్పాటు చేయించినందుకు శ్రీ శాస్త్రిని వారు అభినందించారు.

రాత్రి శ్రీ శాస్త్రి, దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందాతో చాలా సేపు టెలిఫోన్‌లో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో తెంకావిఉన్న రాజకీయ పరిస్థితిని గూర్చి తమ అభిప్రాయాలను తెల్పారు.

పవిత్ర అవశేషం అపహరణపై విచారణ

జమ్ము, ఫిబ్రవరి 3: పవిత్ర అవశేషం అపహరణకు సంబంధించిన అలియో గాన్ని శ్రీనగర్ అదనపు పెనన్స్‌జడ్జి సర్దార్ నిరంజనసింగ్ శత్రువులబట్ల అర్జీ నెస్ క్రింద విచారిస్తారని ప్రభుత్వం జారీచేసిన ఒక ప్రకటన తెల్పుతోంది.

ప్రత్యేకజడ్జి శ్రీనగర్ సెంట్రల్ జైల్‌లో ఈ విచారణ జరుపుతారు. శత్రువు బంట్ల అర్జీనెస్ క్రింద ఇనిపెక్టర్ ఒకబాంబు కేసును, పాత్రబల్ దొంగిలింపు కేసును అక్కడ ఆయన విచారిస్తున్నారు

లాల్ బహదూర్ కానుక

శ్రీనగర్, ఫిబ్రవరి 3: కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఇక్కడ హజ్రత్‌బల్‌మసీదుకు స్వయంగా రు 101 కానుకగా సమర్పించారు.

శ్రీ శాస్త్రి ఇదురోజులపాటు ఇక్కడఉండి నేడు ఢిల్లీకి బయలుదేరివెళ్లారు. హజ్రత్‌బల్ మసీదులో తిరిగి వెంకాల్పబడిన పవిత్ర అవశేషం యదార్థమైనదేనని 15 మంది ముస్లిం మతాధికారులు గుర్తించిన అనంతరం ఆయన ఆ మసీదుకు ఈ కానుక సమర్పించారు.

ఖలీఫీద శ్యామ్‌లాల్ ప్రభృతుల విమర్శ

జమ్ము, ఫిబ్రవరి 3: బక్షీ గులామ్ మహమ్మద్‌చేసిన పైరవీలవల్ల పార్టీబలం క్షీణించిందనీ, పరిపాలనాయంత్రాంగ అసమర్థత ప్రబలిందనీ జాతీయమహాసభ కేంద్ర కార్యవర్గం సభ్యులు ముగ్గురు నేడు విమర్శించారు.

ఈ విమర్శచేసినవారు: శ్రీయుతులు శ్యామ్‌లాల్ సరాఫ్ (ఎం. పి., మాజీ పరిశ్రమల మంత్రి) గిరిధారీలాల్ డోగ్రా (మాజీ ఆర్థిక మంత్రి), త్రిలోచన్‌దత్ తేసిన తప్పులను సరిదిద్దుకునే చర్యలకు బదులు, బక్షీసాహెబ్ పార్టీని, రాష్ట్రాన్ని, దేశాన్నికూడా దెబ్బతీయడానికి విదేశమండా పనిచేస్తున్నారు" అని వీరు ముగ్గురు సమిష్టిగాచేసిన ఒక ప్రకటన తెల్పుతోంది.

'రాష్ట్రంలో వెంకాన్న ప్రమాద భరిత పరిస్థితిని కేంద్రప్రభుత్వం,జాయకులదృష్టికి తీసుకువెళ్లిన" శ్రీ జి. ఎం సాదిక్ పైన, ఆయన మిత్రులుపైన బక్షీగులామ్ మహమ్మద్ "వ్యక్తిగతంగా దాడి" చేసినందుకు ఈ ప్రకటన విచారం వ్యక్తంచేసింది.

ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: శివరాత్రి పుణ్యాల సందర్భమున రోడ్డురవాణా కార్పొరేషన్ శ్రీశైలం, వేములవాడకు ప్రత్యేక బస్సులను నడుపనున్నారు.

శ్రీశైలానికి హైదరాబాద్, విజయవాడ, ఏలూరు, గుంటూరునుండి బస్సులు నడుపుతారు. ఇవి ఫిబ్రవరి 10 వ తేదీ ఉదయం శ్రీశైలానికి బయలుదేరుతాయి. తిరుగు ప్రయాణాలలో 12 వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీశైలంలో బయలుదేరుతాయి.

వేములవాడకు హైదరాబాద్‌నుంచి మాత్రమే బయలుదేరుతాయి. ఇది కూడా 10 వ తేదీ ఉదయం 6 గంటలకే హైదరాబాద్‌నుండి బయలుదేరుతాయి.

ఈ స్థలాల్లో ప్రత్యేక మినహాయింపు తిరుగుప్రయాణం టిక్కెట్లు ఇస్తారు.

శ్రీశైలానికి హైదరాబాద్‌నుండి సింగిల్ రు 15, రిటర్నుకు రు 25-00. విజయవాడ నుండి సింగిల్ రు 9, రిటర్నుకు 16, ఏలూరు నుండి సింగిల్ రు 12, రిటర్నుకు రు 20, గుంటూరునుండి సింగిల్ రు 8, రిటర్నుకు 14, వేములవాడకు హైదరాబాద్‌నుండి సింగిల్ రు 7, రిటర్నుకు రు 12 లు.

ఉభయ జర్మనీలతో అణ్వస్త్ర రహితమండలం

తూర్పుజర్మనీ సూచనకు అమెరికా తిరస్కృతి

జనీవా, ఫిబ్రవరి 3: తూర్పు, పశ్చిమ జర్మనీలను రెంటిని శాశ్వత అణ్వస్త్రరహిత మండలంగావిస్తాటుచేయడంపిందటతూర్పు జర్మనీసేసిన ప్రతిపాదనను అమెరికా తిరస్కరించింది. ఈ సూచనతో తూర్పుజర్మనీ అండజేసిన వ్యవహారపత్రాన్ని ఆమోదించడానికి నిరాకరించింది.

తూర్పుజర్మనీనుంచి ఈ విదేశాంగమంత్రి శ్రీ జాన్జ్‌స్టిబినాయకుడుగా ముగ్గురుప్రభుత్వాలతో ఒక ప్రతిపత్రం హఠాత్తుగా ఇక్కడికి పంపింది. నిరాయుధీకరణానికి, అంతర్జాతీయంగా ఉద్రేకాలు తగ్గించుకు జర్మనీ ఏమి చేయవలసివుంటుందో చర్చించదానికిరాము ఇప్పటికే వచ్చామని, జనీవా నిరాయుధీకరణ సమావేశంతో సంబంధంలేకుండా ఆయాదేశాల ప్రతినిధివర్గాలతో ఈ వ్యవహారంపై చర్చలు జరపగలమని శ్రీ స్టిబి అన్నారు.

పశ్చిమ జర్మనీలో రాకెట్లు ఉత్పత్తి

రష్యా అధిక్షేపణ

మాస్కో, ఫిబ్రవరి 3: అణ్వస్త్రాలను ప్రయోగించడానికి సమర్థమైన రాకెట్లను పశ్చిమ జర్మనీలో ఉత్పత్తి అవుతూవుండటాన్నిగురించి వ్యంగ్యిస్తూ రష్యా నేడు పశ్చిమ జర్మనీకి ఆక్షేపణ తెల్పింది.

ఇబ్బాగే బ్రిటన్, అమెరికా, ఫ్రాంచి ప్రభుత్వాలకుగూడా అధిక్షేపణలను అందజేసింది.

విజయవాడలో ప్రెస్ క్లబ్

శ్రీ రఘురామయ్యచే ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 3: కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఎట్టి పరిస్థితులలోను భాష ప్రకటనా స్వేచ్ఛను, స్వాతంత్ర్యమును చంపుకోవద్దని పత్రికా రచయితలకు సలహా ఇచ్చారు.

కేంద్ర మంత్రి విజయవాడలో శనివారము సాయంత్రం ప్రెస్ క్లబ్‌ను ప్రారంభిస్తూ భారతదేశములో పత్రికారచయిత ఇతరదేశాలతో పోలిస్తే తీసిపోడని, ఉన్నత ప్రమాణాలను నిలబెట్టుకున్నారని అన్నారు. అతిశయోక్తులు మంచివిగావనీ, అందునలన ప్రజలలో పత్రికాపట్ల విశ్వాసము తగ్గుతుందని చెప్పారు. పత్రికా రచయితల తప్పే గోప్పదనే, దానిని ప్రజాభిప్రాయమును స్వకపుమాన మల్పుటకు వినియోగించరాని సలహా ఇచ్చారు. నిజాయితీకి ఎప్పుడూ విలువుండగలదని చెప్పారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు స్వాగతము చెప్పారు. ప్రెస్ క్లబ్‌కు నిబంధనావళిని తయారుచేయుటకుగాను శ్రీ బి. వి. రామారావు సమావేశకర్తగా 9 మందితో ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

సరోజినీదేవి జన్మదినోత్సవం

మహిళాదినముగా పాటింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: ఫిబ్రవరి 13 వ తేదీ స్వర్గీయ సరోజినీనాయుడు జన్మదినము—దేశము అంతటా 'మహిళాదినము'గా పాటించబడుతుందని నిన్న వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

దేశములోని మహిళా సంఘాలన్నీ పాల్గొని భారత మహిళ గొప్పతనాన్ని వెల్పడిచేసి,మహిళల సమస్యలను సభలలో చర్చిస్తారు.

స్వచ్ఛంద ఆరోగ్య సేవా కేంద్రం

ఒక రచయిత

ఆరోగ్య సేవా కేంద్రం ఆశయాలు, నిబంధనలతో పాటు, ఈ దయనీయమైన సంఘటనను డా. సంజీవి తెలియజేశారు.

బాధిత మానవులకు చేయూత నీయటమే ఈ కేంద్రం పథకంయొక్క మహదాశయం. జనాభాలో అధిక సంఖ్యాకులుగా వున్న స్వల్పాదాయ వర్గాలవారి ఉపయోగార్థం వైద్య నివుణులయొక్క వివిధ రకాల అనుభవాలను, నైపుణిని సమీకరించి అత్యల్ప వ్యయంతో వారికి వైద్య సదుపాయం లభింపజేయటానికి ఈ కేంద్రం కృషి చేస్తున్నది.

స్వచ్ఛంద ఆరోగ్య సేవా కేంద్రం,అపూర్వ ప్రయోగమని చెప్పాలి. వైద్య సహాయం నిమిత్తం, ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ ప్రాజెక్టులకు సంక్షేమ కార్యక్రమాలకు అనుబంధంగా ఈ పథకం పని చేస్తుంది.

లాభాపేక్షలేని సంస్థ

స్వచ్ఛంద ఆరోగ్య సేవా కేంద్రం, లాభాపేక్ష లేకుండా ప్రముఖ పౌరులతోను, వైద్యులతోను నిర్వహింపబడుతున్న సంస్థ చట్టం ప్రకారం నమోదు చేయబడిన సంస్థ. ఇది. వైద్య సహాయము, వైద్య విద్య, పరిశోధనలకు ఇప్పుడున్న సదుపాయాలను పెంపొందింపజేయటమే దీని కర్తవ్యము. వెలకు రు. 400 అంతకులోపు ఆర్జిస్తున్న వారు ఇందులో సభ్యులుగా చేరవచ్చు. అప్పుడు వారు వారి కుటుంబంలోనివారు ఈ పథకంయొక్క ప్రయోజనాలను పొందటానికి అర్హులౌతారు.

ఇంతవరకు 1800 పైచిలుకు కుటుంబాలు ఈ పథకంలో చేరాయని వైద్య కేంద్రం కార్యదర్శి వెల్లడించారు.

వైద్యసహాయ పథకం

వ్యాధి ప్రమాదకరంగా పరిణమించినప్పుడు లబ్ధివారలకు ఈ వాడు వెనుకటికంటె హెచ్చు అవకాశాలున్నాయి. అయితే మామూలు వైద్యుడు, నేదేయాలజిస్టులు, లాబొరేటరీ నిపుణులు, ప్రత్యేక సహాయకులు, అస్పత్రి సహాయాన్ని తీసుకొనవలసి ఉంటుంది. స్వల్పాదాయ వర్గాలలోని కుటుంబాలు ఈ ప్రత్యేక వైద్య సౌకర్యాలను ఉపయోగించుకోవాలనుకున్నా, వాటి ఖరీదులు వారికి అందుబాటులో ఉండవు.

ఉచిత ఆరోగ్య తనిఖీ, రోగ నిరోధక ప్రక్రియలు, ప్రత్యేక సలహాలు, ఎక్సరే, క్షయ భయంకరమైన వ్యాధి, క్షయతో మరణిస్తున్న వారి సంఖ్య ఇటీవల తగ్గుతున్న మాటనలు కనిపిస్తున్నప్పటికీ ఈ వ్యాధి ప్రాబల్యం మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కళ్ళల వాతావరణంలో ఈ వ్యాధి విస్తృతంగా విహారం ఇంకా కట్టుబడలేదు. క్షయ వ్యాధికి గురియైన వారికి వైద్య సహాయం,వైద్య పర్యవేక్షణ, ముఖ్యంగా ముఖంమంచి బయట పడ్డ ఒక బిడ్డ ఉదంతాన్ని స్వచ్ఛంద సేవా కేంద్రం కార్యదర్శి మదరాసు వైద్య ప్రముఖులలో ఒకరైన డా. కె. ఎస్. సంజీవి, గతవారం అడయార్‌లోని వైద్య కేంద్రం—మెడికల్ సెంటర్—పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడించారు. ఆ బిడ్డకు మాత్రం చికిత్స చేయటంవల్ల ప్రయోజనం లేదని గ్రహించిన సేవా కేంద్రం వైద్యులు, ఆ బిడ్డ ఆల్మీయులు సందరినీ గూడా పరీక్ష చేసి ఆఖరుకు క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన ఆ బిడ్డ సమీప బంధువుకు ఒకరికి గూడా ఒక సంవత్సరంపాటు ఉచిత చికిత్స చేసి వారిని కాపాడారు.

1961 లో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూచే శంకుస్థాపన చేయబడిన లగాయితు దిన దినాభివృద్ధి చెందిన మదరాసు స్వచ్ఛంద లాబొరేటరీ నడుపుతయము, అస్పత్రితో జాగ్రత్తగా చికిత్స, శస్త్ర చికిత్స సౌకర్యాలు అంబులెన్సు నడుపుతయము మొదలైన పనితీర్పాట్లను అడయార్ స్వచ్ఛంద ఆరోగ్య సేవా కేంద్రం కల్పిస్తుంది.

ఈపథకానికి అయ్యే ఖర్చెంత?

ఈ పథకానికి సంవత్సర ఆదాయంలో ½ శాతం చొప్పున వందా వెల్లించవలసి ఉంటుంది. ఉదా: వంద రూపాయలు సంపాదించే వ్యక్తి నీడాదికి మూడు రూపాయలు లేదా వెలకు 25 నయా పైసలు వెల్లిస్తాడు. రు 100 కంటె ఎక్కువఆదాయం వచ్చేవారికి ఈ స్వచ్ఛంద ఆరోగ్య సేవా పథకం కల్పించే సదుపాయాన్ని అటు తరువాత ఉచితంగానే అలిస్తాయి. రు. 100—400 మధ్య జీతంగల వారు మామూలుగా వెల్లించే రేట్లకంటె 50—75 శాతం వరకు ముందరా అలిస్తుంది.

అమెరికా, కెనడాలనుంచి విరాళం

అడయార్‌లో 25 ఎకరాల భూమిని సేకరించిన మీదట వైద్య కేంద్రం మొదటి దశ నిర్మాణం పూర్తి అయింది. మదరాసు ప్రభుత్వం రు. 9 లక్షలపైగా వాగ్దానం చేసి, రు. 5 లక్షల పైచిలుకు మంజూరు చేసింది. భారత ప్రభుత్వం రు. 35 వేల వరకు ఇదివరకే విరాళం ఇచ్చింది.

మదరాసు రేస్‌క్లబ్, తమ పేర అస్పత్రి స్థానము జాగాను రు. 5 లక్షలు విరాళం ఇచ్చి ఉంది. అమెరికా, కెనడాలలో సేకరించిన విరాళాల ద్వారా రెండు 'ఎక్స్‌రే' యంత్రాలు ఈ కేంద్రంలో నెలకొల్పబడ్డాయి.

పెద్ద పెద్ద సంస్థలు, తమ ఉద్యోగుల నిమిత్తం వడకలను ప్రత్యేకించి ఉంచటానికి వీలుగా ఒక పథకం రూపొందించబడ్డది. దీని ప్రకారం ఈ సంస్థలు వడకలకు రు. 5 వేలు ఇవ్వాలి. ఆ విధంగా ఇచ్చిన సంస్థలు వ్యక్తుల పేర్లు చెక్కబడిన చలవరాతి ఫలకాలను ఆ గదిలో తాపటం చేస్తారు. పుర ప్రముఖులు వలువురు రు. 5 వేలు ఇచ్చి ఒక వడకనో వెయ్యి రూపాయలిచ్చి పోషకులుగానో వంద రూపాయలిచ్చి జీవిత సభ్యుడుగానో ఈ కేంద్రంలో చేరి ఉన్నారు.

ఇప్పుడున్న పెద్ద లేబొరేటరీ సహాయంతో పట్టభద్రులైన మెడికల్ టెక్నీషియన్ల శిక్షణ ప్రారంభించబడ్డది: స్థానిక పరిస్థితుల దృష్ట్యా, వైద్య పరిశోధన రూపొందించబడి అమలు జరుపటానికి ఇక్కడ కృషి జరుగుతున్నది. రోగ నిరోధానికి సంబంధించిన పెక్కు ప్రాజెక్టుల పని ఇప్పటికే ప్రారంభింపబడ్డది.

వైద్య నిధులు ప్రత్యేకించబడిన లక్ష రూపాయలను డా. ఎస్. రంగనాథన్ ధర్మనిధి అడయార్ కేంద్రానికి విరాళ మిస్తున్నది.

డా. ఆచంట లక్ష్మీపతిబ్లాక్

దేశీయ వైద్య విధానాలలో ఆధునిక పద్ధతులపై పరిశోధన నిర్వహించటానికి ఆరోగ్యాశ్రమ సమితి రు. 2 లక్షల 30 వేలు విరాళం ఇచ్చింది. ఈ పరిశోధనలో ఆయుర్వేద విధులుల పరిజ్ఞానం గూడా స్వీకరించబడుతుంది.

ఈ వైద్య కేంద్రం రెండవ దశ నిర్మాణాని రు. 6 లక్షలు అంచనా వేయబడ్డదనీ, విరాళాల ద్వారా ఈ మొత్తం లభించగానే ఆరంభిస్తామనీ డా. సంజీవి చెప్పారు.

సామాన్య పౌరునికి తాను గూడా ఈ కేంద్రంతో పాల్గొంటున్నామన్న భావం కలుగచేయటానికే సామూహ్రత్వం చందాలు వీర్పాటు చేయబడ్డాయనీ, అభివృద్ధి చెందిన దేశాల్లో మాదిరి ఆరోగ్య బీమా ప్రజల దైనందిన ఖర్చులలో ఒకటి కానపేక్షన్నదనీ డా. సంజీవి చెప్పారు.

స్వచ్ఛంద ఆరోగ్య సేవా కేంద్రం నిర్వహిస్తున్న పథకాల్లో వైద్య సహాయ ప్రణాళిక, మదరాసు రేస్ క్లబ్ అస్పత్రి, రోగ నిదాన కేంద్రాలు, (మైలాపూర్, అడయార్, క్రోంపేట) వాటికి అనుబంధించబడిన 'రక్తపు బ్యాంకు' రోగ నిరోధక కేంద్రము, ఆహార నమూనాల దారుల పథకము ఉన్నాయి. ఇంకా 'ఎక

పవిత్రకేశం సరియైనదే: మతాధికారులకు సంతృప్తి

శ్రీనగర్, ఫిబ్రవరి 3: హజ్రత్‌బల్ మసీదులో తిరిగి భద్రపరచబడిన మహమ్మద్ ప్రవక్త పవిత్ర అవశేషం యదార్థమైనదేనని తమకు సంపూర్ణంగా సంతృప్తి కలిగినట్లు షకీర్ మీరాఖ్‌షా ఆధ్వర్యాన 15 మంది ముస్లిం మతాధికారులు ఈ మధ్యాహ్నం ఆ మసీదులో ఏర్పాటైన ప్రత్యేక "దీదార్" (దర్శనం) అనంతరం తెలియజేశారు.

ఈ "దీదార్"కు హజ్రత్‌బల్ వద్ద కార్యనిర్వాహక సంఘం సభ్యుడు నజీర్ అహ్మద్ మీర్, మిర్యాయిజ్ ఫారూఖ్ మొదలైనవారు ఉన్నారు.

"దీదార్" పూర్తి అయిన వెంటనే అక్కడ ఉన్నవారంతా కలసి, ప్రత్యేకించి ఏ శాఖాలేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని అభినందించారు.

ఈ ప్రత్యేక "దీదార్" ప్రజలకోసం ఏర్పాటుచేసింది కాకపోయినా, మసీదు వద్ద గుమిగూడిన వందలాది జనం పవిత్ర అవశేషం యదార్థమైనదే అన్న ప్రకటన వినగానే అనందాశ్రువులు రాలనూ పార్థనలు చేశారు.

శ్రీనగర్ నగరం కొనసాగుతుంగా పవిత్ర అవశేషాన్ని ఆ 15 మంది ముస్లిం మతాధికారులకు చూపారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ షంసుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అక్కడకువచ్చి పవిత్ర అవశేషం విషయంలో వ్యక్తమైన అభిప్రాయ భేదాలను పరిష్కరించటంలో రాష్ట్రప్రభుత్వానికి సహాయపడినందుకు కృతజ్ఞత వ్యక్తంచేశారు.

ఫిబ్రవరి 6 వ తేదీన శాంతియుతంగా ఉత్సవం జరిగినప్పటి "దీదార్" సమయానికి ప్రాధాన్యం ఉండదని, ప్రశాంతమైన వాతావరణంలో ఇతర విషయాలను చర్చించుకొనవచ్చునని ఆయన తెల్పారు. "అట్టి వ్యవహారాలో కూడా శ్రీ శాస్త్రి సహాయం, సేవ నూకు లభించగలవని ఆశిస్తున్నాం." అని ఆయన అన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీనగర్‌లో గడిపిన ఈ ఐదురోజులలోనూ తాము క్రియతులు షంసుద్దీన్, బక్షీగులాం లాస్, మహమ్మద్, సాదిక్‌లతోనూ, తదితరులతోనూ సమాలోచనలు జరిపినట్లనీ, జాతీయసమైక్యత–ప్రభుత్వాల మధ్య సమైక్యతా భావం ఉండగలదని "మనుషులకంటే ఎక్కువ ఆశాభావంతో" ఉన్నామనీ, రాష్ట్రంలో మస్జీదులకు దారితీసే మార్గం ఇది ఒక్కటేనని చెప్పారు.

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ

(1 వ పేజీ తరువాయి)

పరిస్థితులను గురించి ఆయన చాలాసేపు ముచ్చటించారు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం పూర్తిగా విచ్ఛిన్నమైపోయినట్లు జనవాక్య సేకరణ జరపాలని కోరుతూ ప్రజలక్కడ తిరుగుబాటుచేసినట్లు స్ఫురించేవిధంగా అంతర్జాతీయంగా పత్రికలలోనూ భారతీయ పత్రికలలోనూ వివిధంగా ఉదహరించారు.

భారతప్రభుత్వ కాశ్మీర్ విధానంలో మార్పు రావాలనుకోరుతూ షేక్ అబ్దుల్లా, భారత రాష్ట్రపతికి వ్రాసిన లేఖాంశాలను గూడా ఆయన విస్తారంగా ఉటంకించారు

ఇన్ని పత్రికా భాగాలను ఉదహరిస్తూనే, భారతదేశం కాశ్మీర్ సమస్యారాష్ట్ర గురుతరంగా పుంటిందనీ వార్తలపై నిర్బంధాలు విధించటం వల్ల పోలీసుపాలనవల్ల రాష్ట్రంలో ఏమిజరుగుతున్నదీ యితర ప్రపంచానికి తెలియదనీగూడా శ్రీ భుట్టో చెప్పారు.

కలకత్తాలో మతకల్లోలాలు

కాశ్మీర్‌పై మండలిసమావేశాన్నికోరుతూఆయన లేఖ వ్రాసిన్నప్పటికీ కలకత్తాలో మతకల్లోలాలను గురించిగూడా ఆయన ప్రస్తావించారు ముందు భాగాలలోను, తరువాత భాగాలలోను మతకల్లోలాలను పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే లక్ష్యపెట్టేయగా, భారత ప్రభుత్వం కలకత్తాలో దర్యాప్తే తీసుకోకుండా ఆశ్రద్ధ వహించిందని స్ఫురించజేయటానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి యత్నించారు.

తూర్పు పాకిస్తాన్‌లో మామూలు పరిస్థితి పూర్తిగా దిగజారిపోయినా ఉభయదేశాల్లోను అల్లర్లు చెలరేగే ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రమవుతూనే వున్నదనీ, ఉభయులు అప్రమత్తంగా ఉండవలసి ఉన్నదనీ చెప్పారు.

జమ్మూ, కాశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటు మాటలంగా ఉభయదేశాల్లోను మతకల్లోలాలు చెలరేగే ఉభయదేశాల సంబంధాలు క్షీణించి పోయాయన్నారు. జమ్మూకాశ్మీర్‌లో నిమిత్తశేషం మారుంగానటంవల్ల 1500 మైళ్ళ దూరాన్నున్న తూర్పు పాకిస్తాన్ హిందూ అల్పసంఖ్యాక వర్గాలమీద దాడి చేయడానికి జరుగవలసివచ్చిందనీ ఆయన వివరించలేదు.

ఈ ఉభయదేశాల్లోను వదే వదే చెప్పబడుతున్న మతకల్లోలాలు కాశ్మీర్ నివారణకి ముడిపెట్టటానికి శ్రీభుట్టో అనేకకార్యాలు యత్నించారు. పాకిస్తాన్ యాదార్థ్యాన్నిలమోదించటానికి భారతధాయకత్వం విఫలమైందని ఆయన అన్నారు.

భారతదేశంలో తీసుకుంటున్న మైత్రీకార్యక్రమాలనుగూడా ఆయన ప్రస్తావించారు

పాకిస్తాన్ తాను ఆక్రమించుకున్న రెండువేల చదరపుమైళ్ళ భూభాగాన్ని మూడుపార్టీకి కమ్యూనిస్టు చైనాకు–అప్పగించటం ద్వారా యథార్థతిని "సవరణను అస్థిరంచేకుండా మార్చివేసినప్పటికీ, భారత దేశమే మనిని తిక్కరించి రాష్ట్రంయొక్క యథార్థతిని మారుస్తున్నదని శ్రీ భుట్టో ఆరోపించారు.

దౌత్యవరతీలకులు మాటిస్తున్న దానిని బట్టి, ఏదైనా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించటం కేవలం ఆంగ్లో అమెరికన్ రాజ్యాలమీదనే ఆధారపడివున్నట్లు కనిపిస్తున్నదనీ చారువూర్తి ఆలస్యంగా వుండదలచినట్లు వార్తలు వస్తున్నాయి. లండన్‌నుంచి వస్తున్న వార్తలను బట్టి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కొత్త ప్రతిపాదనను తీసుకురాదలచినట్లు తెలుస్తున్నది.

భారత్ - బ్రిటన్ వ్యాపారసంబంధాలు

సర్‌పాల్ ప్రశంస

అన్నామలైనగర్, ఫిబ్రవరి 3 · భారత్ బ్రిటిష్ వ్యాపారం అత్యుత్తమమైన పునాదిపై నిలబడి ఉన్నదని బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్—బూత్ నే డిక్కడ చెప్పడ చేశారు.

అన్నామలై విశ్వ విద్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

1963 సంవత్సరంలో బ్రిటన్ భారత్ నుండి రు. 180 కోట్ల ఖరీదుకు సుంచిన సరుకులను దిగుమతి చేసుకున్నదనీ, కడి బహుశా భారత్ మొత్తం ఎగుమతులో, వాలు సగ వంతు అని సర్ పాల్ చెప్పారు. ఎగుమతులకు బదులుగా భారత్‌కు బ్రిటన్ నుండి మార్చుకోవటానికి వీలైన విదేశీ ద్రవ్యం ఎక్కువగా వస్తుందని ఆయన అన్నారు.

1964 సంవత్సరం భారత్‌ను మంచి వ్యాపార సంవత్సరంగా ఉండబోతున్నదని ఆయన తెల్పారు.

జెనీవాలో జరగనున్న వ్యాపార, టారిఫ్‌ల సాధారణ ఒప్పందం రాష్ట్రాల సమావేశంలో టారిఫ్‌లను తగ్గించటానికి గట్టి ప్రయత్నం జరుగుతుందని, బ్రిటన్ స్వయంగా 50 శాతం వరకు టారిఫ్ సుంకాలను తగ్గించవచ్చునని ఆయన చెప్పారు.

కొలంబోలో చైనా నౌకాకేంద్రం వార్త

కొలంబో, ఫిబ్రవరి 3 : కొలంబోలో అరిదర్జాతీయ నౌకా కేంద్రాన్ని నెలకొల్పాలని చైనా ఆలోచిస్తున్నట్లు 'ఐలండ్ పత్రికలో ఎడిటర్ వార్తలను ఖండించి చైనా కొలంబోలో కార్యాలయం ఖరారుచేసింది. ఏ ఇంకా ఏ ఈ పోర్టులను గూడా దుం సేవా ఏ ప్రత్యేక నౌకాశ్రయం కేటాయించలేదు.



జాంజిబార్ విప్లవ నాయకుడు ఫీల్డ్‌మార్షల్ జాన్‌ఒకెల్లో (మధ్యన కూర్చున్నవారు) తమ సహచరులతో కలిసివున్నప్పటి (జనవరి 16) ఛాయాచిత్రం. —యు. పి. ఐ |

కేరళ రాజధానికి కామరాజ్ ఆగమనం

రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్‌వారితో సమాలోచనలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 4 : కేరళలో రాజకీయ పరిణామాలను వ్యయంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

వచ్చి గాబంతోనే ఆయన ముఖ్యమంత్రి ఆర్. శంకర్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. పి. మాధవన్ నాయర్‌లతో సమాలోచనలకు కూర్చున్నారు

అటుపైన్నా సుధ్యాహ్నం 12 గంటలయే సరికల్లా సుమారు 50 మంది కాంగ్రెస్ ప్రముఖులు వేడి వేడిగానూ, బృందాలు బృందాలుగానూ శ్రీ కామరాజ్‌ను కలుసుకొని మాట్లాడారు

శ్రీ కామరాజ్‌కు ఇక్కడి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొదలైనవారు స్వాగతంచెప్పారు. విమానాశ్రయంలో చేరిన సుమారు 3000 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ కామరాజ్ కనిపించటంతోటే 'కామరాజ్ జిందాబాద్', 'పి. టి. చాకో జిందాబాద్', 'మంత్రివర్గంలో మార్పు అవసరం', మొదలైన నినాదాలు చేశారు. ఈ నినాదాలు పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాసిన అట్టలుకూడా వారు పట్టుకొన్నారు.

అధికారనివాసాన్ని ఖాళీజేసి, స్వంతవూరు అయిన నాగర్‌కోయిల్‌కు హోంమంత్రి పి. టి. చాకో నేటి ఉదయం రాజధానికి వచ్చినట్లు తెలిసింది. కాని ఆయన విమానాశ్రయానికి రాలేదు.

గవర్నరు శ్రీ వి. వి. గిరి మద్రాసు రాష్ట్రంలో తమ పర్యటనను ఆపుజేసుకొని, శ్రీ కామరాజ్ వచ్చిన విమానంలోనే వచ్చారు.

'వస్తాడే కదా వచ్చాను, అప్పుడే ఏమి చెప్పగలను? సాయంత్రం కనబడండి మాట్లాడుదాము' అని శ్రీ కామరాజ్ పత్రికావిలేఖరులు వెళ్ళి కలుసుకోగా అన్నారు. రేపు ప్రొద్దున బయలుదేరి మద్రాసు వెళ్ళదలచినట్లు కూడాచెప్పారు.

'విమానాశ్రయంవద్ద ప్రదర్శనగురించి మీ అభిప్రాయం ఏమిటి? అని అడుగగా, 'మీకు తెలుసుగా, మీరు వ్రాయండి', అని శ్రీ కామరాజ్ అన్నారు.

ఇంతకీ ఏమిజరుగబోతున్నట్లు? అని అడుగగా, 'వార్తలన్నీ మీరు ప్రకటించేశారు, ఇప్పుడు నేనేం చెప్పగలను, అని ఆయన ఎదురు ప్రశ్నవేశారు.

విమానాశ్రయంవద్ద ప్రదర్శనం చేసిన కార్యకర్తలలో చాలామంది శ్రీ చాకో జిల్లా అయిన కొట్టాయంనుంచి వచ్చినవారే.

ఇదం శ్రీ కామరాజ్ నట్టూ మూగి, కదలటానికి వీలులేకుండా చేసినందున పోలీసులు కల్పించుకొనికారువద్దకుదారిచేయవలసివచ్చింది.

కాశ్మీర్ లినీకరణ చర్యల నిలిపివేత

భారత్ హామీ యివ్వాలని బ్రిటన్ అమెరికాల సూచన

సమితికార్యాలయం న్యూయార్క్, ఫిబ్రవరి 4 భద్రతామండలి సమావేశానికివచ్చిన భారతప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం సి. చాగ్లా, పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ భుట్టో ప్రసంగానికి రేపు సమాధానం యిస్తారని తెలుస్తున్నది

భద్రతామండలిలోని బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్, విస్తృత ఉద్యమం, శ్రీ చాగ్లాను కలుసుకొని కొద్దిసేపు సంభాషించారు పిమ్మట శ్రీ చాగ్లా, పోయట్ ప్రతినిధి శ్రీ ఫెడెరెంకోను, బరీర్‌కోస్టా, మొరాకో, నార్వే ప్రతినిధులను కలుసుకున్నారు

శనివారంనాడు భారత ప్రతినిధి మండలిలోని అమెరికాప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్‌ను, బ్రెజిల్, ఐక్ ప్రతినిధులను దర్శించారు.

కాశ్మీర్‌ను భారత యూనియన్‌లో కలిపివేయటానికి తడువరి చర్యలేవీ తీసుకోనివి భారతదేశం ఒక విధమైన హామీయివ్వాలని ఢిల్లీలోని బ్రిటిష్ అమెరికన్ రాయబారులు సూచించివున్నట్లు కొన్నివార్తలు అందాయి. అయితే ఇది కేవలం తన అంతరంగిక వ్యవహారంగా పేర్కొంటూ భారతదేశం ఈ ప్రతిపాదన తిరస్కరించింది.

కాశ్మీర్ ప్రజాభిప్రాయం భారత్ కే అనుకూలం

—లాల్ బహదూర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయం ఇప్పుడు 'ఖచ్చితంగా' భారతదేశానికే అనుకూలంగా వున్నదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

శ్రీనగర్ నుంచి రాత్రి తిరిగివచ్చిన శ్రీ లాల్‌బహదూర్ అక్కడి పరిస్థితి పత్రికా ప్రతినిధులకు వివరించారు.

అంతకు ముందు శ్రీ లాల్‌బహదూర్ రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూలను కలుసుకొన్నారు. ప్రధాన మంత్రితో ఆయన 40 నిమిషాలసేపు గడిపారు హజ్రత్‌బల్ మసీదులో విన్న ప్రవక్త పవిత్రావశేషాన్ని ముట్టాలకూ, ఉలేమాలకూ ప్రత్యేకంగా చూపించిన ఫలితం ప్రధాన మంత్రికి సంతోషం కలిగించిందని శ్రీ శాస్త్రి అన్నారు. అట్లా ముందుగా వారికి చూపించి, అది అసలైనదేనని వారు తృప్తిపొందేటట్లు చేయటం మంచిదని తాను శ్రీనగర్ వెళ్ళటానికిముందు ప్రధానికూడ సలహా ఇచ్చారని శ్రీ లాల్‌బహదూర్ చెప్పారు.

పవిత్రావశేషం అసలైనదేనని తేలినతర్వాత అక్కడి పరిస్థితి నిశ్చయంగా మెరుగయిందని ఆయన అన్నారు

పవిత్రావశేషం చౌర్యం సందర్భంగా జరిగిన అల్లర్లన్నవాడు అరెస్టు అయినవారిని విడుదల చేసి, పరిహారం ఇవ్వవలసిన కార్యాచరణపథకం కోరిందని, 6–వ తేదీ 'దీదార్' అనంతరం అన్నీ చూసుకోవచ్చునని తాను చెప్పిన సలహా ఆంగీకరించారనీ ఆయన అన్నారు.

విద్యావిధానంలో మార్పులు అవసరం

—సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

కోయంబత్తూర్, ఫిబ్రవరి 3: తమకు భవిష్యజ్జీవితంలో జీవనగానూండి నిల్వగల విద్యలను నేర్పకపోయినట్లయితే, భారత యువజనం, నిత్యము మారుతున్న ప్రపంచంలో వెనకబడిపోగల ప్రమాదం వున్నదని కేంద్ర భారీ ఇంజనీరింగు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు హెచ్చరించారు.

అక్కడకు సమీపంలో ఉన్న ఒడ్డర్ పాలయంలో లక్షరూపాయల వ్యయంతో నిర్మించిన కర్దిమిల్లుం ఉన్నత పాఠశాల ఆలాకు కొత్త భవనాన్ని ఆయన ఆవిష్కరించారు.

ప్రస్తుత విద్యావిధానంలో, నవభారత నిర్మాణ బాధ్యతకల యువతరానికి తగిన గట్టి మార్పులు రావాలని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

దేశాభివృద్ధి పథ విద్యాప్రమాణాన్నిబట్టి నిర్ణయింపబడుతుందని, అందువల్ల ప్రణాళికలో విద్యారంగానికి అత్యున్నతస్థానం యివ్వబడిందని ఆయన తెల్పారు. అయినా లక్ష్యాన్ని సాధించలేకపోతున్నామని ఆయన వ్యక్తపరచారు.

పాఠ్యాంశాలనుండి శాస్త్రం, సాంకేతిక శాస్త్రంవంటి విషయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, విద్యాభ్యాసం పూర్తిఅయాకనే తమ ఉద్యోగాలు నిర్వహించటానికి వారిని సమర్థులుగా తీర్చిదిద్దేటటువంటి విద్యా పద్ధతులను విద్యాటువేయాలని ఆయన కోరారు.

ఈ విషయంలో పురోగమించిన కొన్ని పాశ్చాత్యరాజ్యాల ఉదాహరణను అనుసరించాలని ఆయన విద్యావేత్తలకు విజ్ఞప్తిచేశారు.

కలకత్తా, ఫిబ్రవరి 3 : కమ్యూనిస్టు పార్టీ తాలుకు పశ్చిమ బెంగాల్ సమితిని పునరుద్ధరించబడింది. పార్టీ కేంద్ర కార్యాలయం చ్యుడు శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ నేడిక్కడ పశ్చిమ బెంగాల్ సంఘం సభ్యుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు

బ్రిటిష్ ఎస్టేట్లపై 'ప్రత్యక్ష ఆజ్ఞాయుక్తి'

ఇండోనేషియా ప్రభుత్వచర్య

జకర్తా, ఫిబ్రవరి 3 బ్రిటిష్‌వారి యాజమాన్యంలోవున్న, రబ్బరు, టీ, కొబ్బరి ఎస్టేట్లను నష్టిటనీ ఇండోనేషియా ప్రభుత్వం ప్రత్యక్ష ఆజ్ఞాయుక్తికింద తీసుకున్నట్లు నేడు ప్రకటించారు

ఈ ఎస్టేట్లు చాలా పెంకూ జాగా, ఉత్తర సుమత్రాలలో ఉన్నాయి. ప్రభుత్వపు చర్య తాత్కాలికమైనట్టనీ వ్యవసాయానికి సంబంధించిన శాఖల తాలూకు పర్యవేక్షక సంఘాలు ఈ 'చర్య'కు లమలు జరుపుతాయనీ కూడా ప్రకటించారు

సిరవాక్, బాలాలోని ఇండోనేషియా గెరిల్లాలు విమానాల ద్వారా దుడ్డ విరుచుకు కవచాలు వేసుకుని ఇండోనేషియా ప్రభుత్వానికి అప్పగించారు.

కొఠారీస్ ఎకనమిక్ గైడ్ & ఇన్‌వెస్టర్స్ హాండ్ బుక్ ఆఫ్ ఇండియా

(ఇన్‌వెస్టర్స్ ఎన్‌సైక్లోపీడియా చేర్చబడియున్నది)

పెట్టుబడిదారులకు, ఋణదాతలకు, ఆర్థికవేత్తలకు, విద్యార్థులకు, సామాన్య మానవునికి - ఉపయోగకరమైన 25 యేండ్ల సేవా ఫలితము - ఈ పుస్తకము ఆర్థిక పారిశ్రామిక రంగములలో ప్రవేశమున్న ప్రజలందరికి సుపరిచయమైన ఖండాంతర ప్రఖ్యాతి గలది.

3500 పారిశ్రామిక సంస్థల ఆర్థిక వివరములు మరియు యితర వివరములున్నూ, - పన్నుల విధానములు - విదేశీ పారిశ్రామిక సహకారులకు ఆశాజనకము, లాభదాయకము అయిన విషయములు - ఆర్థికాభివృద్ధి సమీక్షలు - ప్రముఖ పారిశ్రామికనేతలు మరియు అధికారములోని పెద్దలు రచించిన ప్రత్యేక వ్యాసములు - లైసెన్సింగు, పారిశ్రామిక సహకారము, సువర్ణ నియంత్రణ-వ్యక్తిగత పొదుపు నగైరా...వగైరాలు యిందు గలవు.

అక్షరవారి సెక్షనుల విభజన:

బ్యాంకులు	మినరలేనియస్ కంపెనీలు	కాటన్ టెక్‌స్టయిల్స్
ఇంజనీరింగు	పేపరు	వెజిటబుల్ అయిల్
ఇన్సురెన్సు	ప్లాంటింగ్స్	గవర్నమెంటు సెక్యూరిటీలు
ఇన్‌వెస్టుమెంటు ట్రస్టులు	పబ్లిక్ సెక్టర్	జనరల్ ఇన్‌ఫర్మేషన్
జూట్	షిప్పింగ్	మరియు ఒక సప్లిమెంటు
మైనింగ్ అండ్ కెమికల్	షుగర్	టాక్సేషన్

పారిశ్రామికాభివృద్ధినిగూర్చిన ఛార్టులు, మ్యాపులు, గ్రాఫ్‌లతో వివరములు గలవి.

3000 పేజీల యీ సమగ్ర సంగ్రహ వివరముల గ్రంథము, పారిశ్రామిక ప్రముఖులు, రాజకీయవాదులకు మధ్య బహుళ ప్రచారములో గలదు - పూర్తిగా మార్పులతో - విస్తరణతో - యేటేటా కూర్చబడు - సాటిలేని ప్రచురణ. అందుచేత "తప్పక" మీ ముందు వుండ వలసినదే!

ప్రసంచపు నలుమూలలనుండి అందిన ప్రశంసలు ప్రత్యేకి బుక్‌లెట్‌గా ప్రచురింపబడినది. కోరినవారికి ఉచితము.

వెల: ఇండియాలో రు. 50/- (పోస్టేజి, ప్యాకింగ్‌నకు రు. 10/- అదనము) విదేశాలకు £6 లేక $ 17 (సర్ఫేస్-మెయిల్‌ద్వారా పోస్టు ఉచితము)

(ప్రచురణ ఖర్చులు మిక్కిలి లభికమగా నున్నందున, కొద్ది కాపీలే ప్రచురణకు గలవు. మీ ఆర్డరు నేడే పంపి యెడల. మీకు మేము యితోధిక సేవ సమకూర్చగలము.)

కాపీలు ప్రచురణకర్తలవద్ద లభించును:

మెసర్స్ కొఠారి & సన్స్,

షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్,

ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

ఈ మీ సమీపమునందలి పెద్ద పుస్తక విక్రేతల వద్ద లభించును.

తూర్పుపాకిస్తాన్ నిర్వాసితులు

త్రిపురకు 325 కుటుంబాల రాక

అగర్తలా, ఫిబ్రవరి 3: తూర్పుపాకిస్తాన్లో ఇటీవలి కొట్లాటల సందర్భంగా 325కుటుంబాలు త్రిపురకి తరలివచ్చినట్లు ముఖ్యమంత్రి ఎస్. ఎల్. సింగ్ తెలిపారు.

ఇంత అల్లిమంచి అటువంటి త్రిపురకు ఇదివరకు 25 వేలమంది వచ్చినట్లుకూడా ఆయన చెప్పారు.

కొత్తగావచ్చిన తూర్పుపాకిస్తాన్ నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకువున్నపుడు రకం పరిశ్రమలు నెలకొల్పటం గురించి చర్చించేందుకు అభివృద్ధి శాఖ కమీషనరు ఢిల్లీనుండి వస్తున్నారు.

మహారాష్ట్ర సహాయం

తూర్పుపాకిస్తాన్ నిర్వాసితుల పునరావాస నిమిత్తం దండకారణ్య ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆనుకొనివున్న చందా జిల్లాలోని 20 వేల ఎకరాల ఇండిన్ని తాము ఇవ్వదలిచినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. పి. నాయక్ వెల్లడించారు

ఈ విషయంలో తాము చేయగలిగిందేమిటో పరిశీలించేందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి బిజేన్ మిత్ర కోరాపుట్టి జిల్లా వెళ్లారు

ఈ పునరావాస సమస్యను గురించి చర్చించటానికి కేంద్ర పునరావాస మంత్రి మెహర్‌చంద్ ఖన్నా 7–వ తేదీన ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది

తూర్పు పాకిస్తాన్లో హిందువులు భద్రంగా క్షేమంగా వున్నారని, కల్లోలం సందర్భంలో శిబిరాలలో తలదాచుకొన్నవారు స్వగృహాలకు వెళ్ళిపోయారనీ ఆ రాష్ట్ర గవర్నరు అబ్దుల్ ముసీంఖాన్ నిన్న కరాచీలో అన్నారు

కలకత్తా, జిల్లాలో ఇటీవలి మత కల్లోలాలు తాత్కాలికమైనవేనని, అందుచేత భారీ ఎత్తున జనాభా వలసా అవసరంలేదు రాజీనామా చేసిన మంత్రి బిలావూర్‌లో అన్నారు.

పాకిస్తాన్ దుష్ప్రచారాన్నదారుమా దౌర్జన్యాలను పురస్కరించుకుని భారత ఉపఖండంలో మతస్పర్థమ పుష్టిస్తున్నదని కెనడాలోని క్విబెక్ ప్రాంతీయ టెలిగ్రాఫ్ పత్రిక విమర్శించింది.

కాశ్మీరు నాయకులతో శాస్త్రి ఒప్పందం

శ్రీనగరు, ఫిబ్రవరి 2 · ప్రవక్త పవిత్ర కేశాన్ని బహిరంగంగా చూపేరోజున అనగా ఫిబ్రవరి 6 వ రాష్ట్రంలో శాంతిని కాపాడే విషయమై స్థానిక నాయకులతో కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మృదువైన నికివచ్చినట్లు తెలిసింది. చర్చలు పూర్తయ్యాక సందున శ్రీ శాస్త్రి రేపు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇవాళ మధ్యాహ్నం బక్షీగులాం మహమ్మద్ శ్రీ శాస్త్రిలో గంటసేపు మాట్లాడారు ఉదయం ముఖ్యమంత్రి షంసుద్దీన్‌తోను, సాదిక్, మీర్‌కాసిం ప్రభృతులతోను చర్చించారు

చంద్రుని ఢీకొన్న అమెరికా ఉపగ్రహం

ఒకనెలలో మరొకప్రయోగం

వనడెన్బర్గ్, కాలిఫోర్నియా, ఫిబ్రవరి 2: అమెరికా ప్రయోగించిన రేంజర్-6 నేటి ఉదయం చంద్రమండలాన్ని గుద్దుకొన్నదికాని చంద్రుడి ఫోటోలు పంపలేకపోయింది.

గురువారం ఉదయం చంద్రమండలయానం ప్రారంభించి సక్రమంగానే గమ్యంవరకు వెళ్ళిన రేంజర్-6 చంద్రమండలం తూర్పుభాగంలో కల సీ ఆఫ్ ట్రాంక్విలిటీమీద పడినట్టు అంచనాకుఢీకొన్నది. చదునుగావున్నప్రదేశంలో ఆ కృత్రిమ ఉపగ్రహం క్రిమినలె కప్పింది.

బ్రిటన్‌లో జాడ్రెల్ బ్యాంకిరేడియో టెలిస్కోప్ రేంజర్-ఆరు తాకిడిని గ్రహించింది.

టెలివిజన్ కెమెరాలు అనుకొన్నట్టు పని చెయ్యలేదని జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీస్ డైరక్టర్ డాక్టర్ విలియమ్ పికరింగ్ అన్నారు.

ఉపగ్రహ వైఫల్య కారణాలపై పరిశీలనలు జరుగనున్నవి. మరి మూడు రేంజర్‌లను ప్రయోగించ బోతున్నారు. ఒకనెలలోనే ఇంకొకటి చంద్రమండలానికి పంపబడ గలదట.

అర్జెంటినాలో రైళ్ల ఢీ: 30 మంది మృతి

బ్యూనస్ ఎయిర్స్, ఫిబ్రవరి 2. ఇక్కడకు 80 కి. మీ దూరంలో రెండురైళ్ళు నిన్న గ్రుద్దుకోగా 30 మంది చనిపోయారు. ఒక కోచి తగలబడిపోయింది. 80 మంది గాయపడ్డారు.

7 గురి దుర్మరణం

లాపాజ్, ఫిబ్రవరి 2: కార్మికవాడలో ఒక లోట భారీవర్షాల ఫలితంగా కొండచరియలు విరిగిపడగా 5 గురు పిల్లలతో సహా 7 గురు చనిపోయారు. మరో 5 గురు కనుపించలేదు.

పశ్చిమజర్మనీ శాస్త్రీయ పరిశోధనశాఖమంత్రి శ్రీ హాన్స్‌లెన్జ్, తమ భారత పర్యటనలో యిటీవల మద్రాసు వచ్చినప్పుడు రాజ్‌భవన్ వద్ద గవర్నర్ శ్రీ మేథీని కలుసుకున్నప్పటి చిత్రం. ఆయన సతీమణి శ్రీమతి లెన్జ్, నోబెల్ బహుమతి గ్రహితఆచార్య జెన్సన్, జర్మన్ శాస్త్రీయ పరిశోధకశాఖ డైరెక్టర్ డా॥ జె. ప్రెట్స్కా, మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్‌లను గూడా చిత్రంలో చూడవచ్చు.

కి. శే. కుమారి కృష్ణదవే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అఖిలభారత కాంగ్రెసుసంఘ విదేశసంబంధాల విభాగం అదనపు కార్యదర్శిని కుమారి కృష్ణదవే నేడు చనిపోయారు. ఆమె వయస్సు 34 ఏండ్లు. అ. భా. కాం. సంఘమహిళా విభాగంతో కూడా తనకు సంబంధం వుండేది. అంత్యక్రియలకు శ్రీమతి ఇందిరాగాంధి, పార్లమెంటు సభ్యులు నలుపురు ప్రముఖులు హాజరయ్యారు. అ. భా. కాం. సంఘ కార్యాలయం నేడు మూసి వేశారు.

బడుగుదేశాల అభివృద్ధి: సంపన్నదేశాల కర్తవ్యం

ఆరిక వ్యవహారాలలో అంతర్జాతీయతాభావం అధికం అవాలని పగ్వాష్ మహాసభ సూచన

ఉదయపూర్, ఫిబ్రవరి 3: మానవాళి భవితవ్యాన్ని మహోజ్వలం చేయగల సాధనాలు ఆధునిక విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలవల్ల సమకూరినవి. కాని ఈనాడుకూడా మానవ జాతిలో సగభాగం దారిద్ర్యంలో, దైన్యంలో అలమటిస్తున్నదనేది. అభివృద్ధి చెందిన దేశాలకూ, వర్ధమాన దేశాలకూ మధ్య ఆర్థిక వ్యత్యాసం పెరుగుతున్నదనేది కఠోరమైన సత్యం. ఈ వ్యత్యాసం ఇట్లాగే వృద్ధిచెందేటట్లయితే ప్రపంచం శాంతి భద్రతలకే ప్రమాదం ఘటిల్లుతుంది. కనుక సమస్త ప్రపంచంలోని సాధనసంపదను సద్వినియోగం చేసేందుకు అంతర్జాతీయతాభావం అవసరం అని ఇక్కడ జరిగిన పగ్వాష్ మహాసభ అభిప్రాయ పడింది.

ఆదురోజులక్రితం ఆరంభమై రాత్రితో సమాప్తమైన ఆ మహాసభ సంపన్నదేశాలు బడుగుదేశాలకు ఏయేవిధంగా తోడ్పడచ్చునో సూచించింది. ఆ విధమైన తోడ్పాటు మేలితరమైన ప్రపంచ నిర్మాణానికి పెట్టుపెట్టుబడే కాగలదని పేర్కొన్నది. ఆసహాయం పటిష్ఠంగా వుండాలంటే దీర్ఘకాలికమై, అప్పటికంటే అధికమై వుండాలని సూచించింది.

అన్నిటికంటే ప్రధానమైనది ఆర్థిక వ్యవహారాలలో అంతర్జాతీయతాభావం అధికం కావాలి. ప్రపంచ సాధనసంపద వినియోగానికి వివిధదేశాల సహకారంతో పథకాలు తయారు కావాలి, వర్ధమానదేశాలకు చేసే సహాయం నందర్భంలో ప్రచ్ఛన్నయుద్ధ 'దృష్టి'ని విసర్జించాలి. పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రపంచ రాజకూటాలు రెండింటిలోని వారూ తోడ్పడటానికి వీలైన సన్నాలు వెలకొనటంద్వారా ఇది సాధ్యమవుతుంది ఉదాహరణకు వంద బిలియన్ డాలర్ల భూమి చదును చేసుకు పోయే సమస్యను ఎదుర్కొనటానికి ఈ విధంగా పూనుకోవచ్చు.

అంతరిక్షంమీదా, మహాసముద్రాల మీదా, దక్షిణ ధ్రువప్రాంతంమీదా, అధికారం సమితికి అప్పగిస్తే నూత్న పదార్థాధారాలను వర్ధమానదేశాల ప్రయోజనానికి వినియోగించే వీలు ఏర్పడుతుంది.

ఆరోగ్యానికీ, భూగర్భ పరిశోధనలకూ సంబంధించిన సర్వేలకు ప్రవీణుల అధ్యర్యాన వివిధదేశాల యువకుల బృందాలను సమితి అధ్యర్యాన ఏర్పాటు చేయాలి. నిత్యనవీన శాస్త్ర నేతనాల సందర్భంలో ధనిక నిర్ధనికి దేశ భేదాలు లేకుండాచేసే సాదేశాలనుంచి ఉర్తమలయినవారు అన్యదేశాలకు వెళ్ళి పోవటం ఆగిపోతుంది.

సమితి అధ్యర్యంలో సాధన సంపదను పరిశీలనకు ఒకసంస్థను ఏర్పాటుచేయాలి. ఆ సంస్థ నిర్వహణలో సమితి సాంస్కృతిక సంస్థ ప్రధానపాత్ర వహించాలి.

ఇట్లాగే ప్రపంచ ఆరోగ్యసంస్థ అధ్యర్యాన ప్రపంచ ఆరోగ్య పరిశోధనాసంస్థ ఒకటి నిర్వర్తాలి. అని ఈ మహాసభ సూచించింది.

కంటాబాంజిలో బాడ్మింటన్ పోటీలు

కంటాబంజి, ఫిబ్రవరి 2: కంటాబంజిలోని అగ్రేరియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన మార్చి 6 వ తేదీనుంచి 9 వ తేదీవరకు బాల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్, అక్షన్‌బిడ్జ్, కంట్రాక్ట్ బ్రిడ్జ్, షటల్‌కాక్, వాలీబాల్, కబడీలలో అఖిలభారత స్థాయిలో టోర్నమెంటులు జరుగగలవని ఇన్‌స్టిట్యూట్ గౌరవ కార్యదర్శి తెల్పుతున్నారు.

ఎంట్రీలకు గడువు ఫిబ్రవరి 16 వ తేదీతో సమాప్తమవుతుంది.

మెక్‌మాహన్ రేఖవద్దకు సేనలను పంపే సమస్య

శ్రీలంక ప్రధానికి హామీ ఏమీ ఇవ్వలేదని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: భారత సేనలను మెక్‌మహాన్ రేఖవద్దకు పంపే ఉద్దేశంలేదని ప్రభుత్వం శ్రీలంక ప్రధానికి ఎన్నడూ ఎటువంటి హామీనీ ఇవ్వలేదని విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

అటువంటి హామీని ప్రధాని శ్రీమతి బండారునాయకేకి ఇచ్చారనీ, ఆమె 1963 మార్చి 7-వ తేదీ నా ప్రధానికి వ్రాసిన లేఖలో ఈ హామీని పేర్కొన్నారనీ స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. మసానీ ఈమధ్య వెల్లడించి వున్నారు. దానిని గురించి ప్రశ్నించగా ఈ ప్రతినిధి ఇంకా ఇట్లా అన్నారు: అటువంటి ఉత్తరం ఒకటి ఉన్నట్లే ప్రభుత్వానికి తెలియదు. ఈ హామీని గురించి గత డిసెంబర్లోనే ఒకవార్త హాంగ్‌కాంగ్‌నుంచి రాగా మేము ఖండించి వున్నాము. మెక్‌మహాన్ రేఖవరకూ మన సేనలను పంపేందుకు ప్రతిబంధకం ఏమీలేదు. అదంతా భారత ప్రాంతమే. అయితే ఆ నిర్ణయం చేయవలసింది సైనిక సలహాదారులు.

పెళ్ళివారి బస్సు పేరొక బస్సుతో ఢీ; 4 గురిమృతి

50 మందికి గాయాలు:

జలంధర్ సమీపాన సంఘటన

జలంధర్, ఫిబ్రవరి 3: పెళ్ళివారిని తీసుకుని వెళ్తున్న ఒక బస్సు చండీగర్‌నుండి వస్తున్న పంజాబ్ రోడ్వేస్ బస్సుతో ఢీకొన్న ఫలితంగా నేటి సాయంత్రం నలుగురు మరణించారు, మరొకరు 50 మంది గాయపడ్డారు. ఈ దుస్సంఘటన ఈ నగరంలో నదిమైళ్ళ దూరంలో ఉన్న చెమ్రా రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగింది.

పెళ్ళివారి బస్సు జలంధర్ కంటోన్‌మెంటు నుండి జెతోమండికి వెళ్తున్నది. ఈ బస్సు డ్రైవర్ తక్షణం మరణించాడు. ఇంకొక బస్సు డ్రైవర్ తీవ్రగాయాలతో స్పృహతప్పి ఉన్నాడు. గాయపడ్డవారి నందరినీ ఇక్కడి పౌర ఆస్పత్రిలో చేర్చారు.

జలంధర్ డెప్యూటీ కమిషనర్ పోలీసు బృందంతో ప్రమాదస్థలానికి వెళ్ళారు.

ఫరీద్‌కోట, ఫిబ్రవరి 2: విద్యుచ్ఛక్తిశాఖ జీపు ఒకటి బికనీర్ కాల్వలో గతరాత్రి పడిపోయింది. ముగ్గురు సిబ్బంది కనుపించడంలేదు. నాలుగవ వ్యక్తి మరణించాడు.

ఏంపే భాంతమే విదాల!
తింటే గారెలే విదాల!
కొంటే
శ్రీ గిరిజా గైడ్స్
కొనాలి!
'శ్రీ గిరిజా గైడ్స్' 3, 4, 5 తరగతులకు-అన్నిసబ్జెక్టులతో-ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతములలో కూడ మన్నన పందికొన్నాయి! (వెల: రు. 1-00, రు. 1-25, రు. 1-50)
"శ్రీ గిరిజా ఇంగ్లీష్ రీడర్స్"
3, 4 తరగతులకు లత్యుత్తమమైనవి. (వెల: రు. 0-45, రు. 0-66).
శ్రీ గిరిజా పబ్లికేషన్సు, విజయవాడ-1

హెచ్చు పంటలు పండించి బహుమతులను పొందండి!
మాచే తయారుచేయబడిన రసాయనపు ఎరువుల మిశ్రమాలను వుపయోగించి హెచ్చు పంటలు పండించిన పశ్చిమగోదావరిజిల్లాలోని రైతులకు సాంద్ర వ్యవసాయ (I.A.D.P.) శాఖవారి శిఫార్సుపై బహుమతుల నివ్వడానికి నిర్ణయించినామని తెలుపుటకు సంతోషపడుచున్నాము.
ఇట్లు,
పశ్చిమ గోదావరి జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఏలూరు.

రాజధాని వార్తలు

లోహపారిశ్రామికుల దేశవ్యాప్త ఉద్యమం

మూడు అంచెల కార్యక్రమం తయారు

హైదరాబాదు, ఫిబ్రవరి 2: భారత లోహ, ఇంజనీరింగు కార్మికులసమాఖ్య సమావేశం తన జాతీయోద్యమసంఘానికి మూడు అంచెల కార్యక్రమాన్ని ప్రతిపాదించింది. హెచ్చుగావున్న ధరలు, పన్నులను తగ్గించాలని, వేతనాలు, కరవుభత్యం, బోనస్‌లను పెంచాలని, ఫ్యాంకులు, ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని జాతీయంచేయాలని కోరుతూ చేయతలపెట్టిన ఆందోళనోద్యమాన్ని తీవ్రతరం చేయటానికి ఈ కార్యక్రమం ఉద్దేశిస్తున్నది. సమాఖ్య సమావేశం నేటితో పూర్తయినది.

జాతీయోద్యమ సంఘం రేపిచ్చట సమావేశమవుతుంది.

ఈ కార్యక్రమం ప్రకారం మొదట్లో, సమ్మెకోబడిన కొంతమంది కార్మికులు, ఫ్యాక్టరీలు, సంస్థల ముఖద్వారాలముందు మూడు రోజులపాటు నిరాహారదీక్షను జరుపుతారు.

ఒకవారం తర్వాత కార్మికులంతా 15 నిమిషాలపాటు సమ్మెచేస్తారు. చివరకు మరోవారం తర్వాత ఢిల్లీ పార్లమెంటుభవనంవద్ద 'శాంతియుతమైన భారీ సత్యాగ్రహం' జరుపబడుతుంది.

సమాఖ్యకు అనుబంధంగావున్న ప్రతికార్మిక సంఘం మూడురోజుల సత్యాగ్రహం చేయటానికి అయిదుగురు కార్మికులపేర్లను యివ్వాలని ఈ కార్యక్రమం కోరుతున్నది. 15 నిమిషాల సమ్మె దేశమంతటా జరగాలని ఉద్దేశిస్తున్నారు. కార్మికులు ఫ్యాక్టరీద్వారాలవద్ద గుమికూడి, ప్రదర్శన జరపాలని పనిలోకి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమం ప్రకారం పార్లమెంటు భవనం ఎదుటగా జరిగే సత్యాగ్రహానికి ప్రతి అనుబంధ కార్మికసంఘం ఒక్కొక్క నాయకుని పంపాలి.

భూమిపై పొర పరిశీలన ప్రారంభం

శ్రీ భగవంతం వెల్లడి

హైదరాబాదు, ఫిబ్రవరి 2: బయోఫిజికల్ పరిశోధనామండలి ఆధ్వర్యంలో భారత్‌లో భూమిపై పొర పరిశీలనకు సంబంధించిన సమష్టికృషి ఇప్పుడిప్పుడే ప్రారంభించబడుతున్నది. భూమి లోపలిభాగం మూడు భాగాలుగా విభజించబడింది. అందులో భూమిపై భాగానికి 35 కి. మీ. దిగువన, దానికి 1000 కి. మీ. లోతున ఉన్న భాగాన్ని భూమిపై పొర అంటారు. శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనాసంఘం ఈ మండలిని ఏర్పాటుచేసింది.

నిన్న సాయంత్రం భారత బయోఫిజికల్ సమాఖ్య తొలి వార్షిక సమావేశం జరిగిన సందర్భంలో భూమిపై పొరకు సంబంధించిన సమస్యలను భారత బయోఫిజిక్స్ శాస్త్రవేత్తల దృష్టికి తేవటానికి ఒక సమ్మేళనం జరుపబడింది. అందులో మాట్లాడుతూ కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్ర సలహాదారు డాక్టర్ ఎస్. భగవంతం భూమిపై పొర పరిశీలనలు ప్రారంభించబడుతున్న విషయాన్ని వెల్లడిచేశారు.

భూమిపై పొర ప్రాజెక్టు ఈ ఏడాది జనవరిలో ప్రవేశపెట్టబడిన అంతర్జాతీయ ప్రాజెక్టు. ఇందులో అనేకదేశాలు పాల్గొంటున్నాయి.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: గవర్నరు, ఇవాళ ఉదయం పర్యటనముండి రాజధానికి తిరిగి వచ్చారు.

మునిసిపల్ ప్రాంతం సర్వే వ్యవహారం

రు 12 లక్షలు మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: మునిసిపలు ప్రాంతమును సర్వేచేయించుటకు అయ్యే ఖర్చు లక్షింద ప్రభుత్వము కార్పొరేషన్‌కు రు 12 లక్షలు మంజూరుచేశారు. అవ్యక్తకోసము దరఖాస్తు పంపవలసిందిగా కమిషనర్‌కు సూచించారు.

నగరంలో కబేళాల నిర్మాణమునకు వార్షిక బడ్జెట్‌లో రు 3½ లక్షలు కేటాయించినట్లు కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ జనవరి 31 న జరిగిన సమావేశములో కార్పొరేషన్‌కు తెలియజేశారు. జాతీయ ఉద్యానవనము పథకము అమలుజరుపు బడుతుందని, హుస్సేన్‌సాగర్ మట్టూర్డ్డు నిర్మించాలనే సూచన తమదేనని పైనుండి వచ్చిందిగాదని కమిషనర్ చెప్పారు.

శాసనపరిషత్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 3: 1963 డిసెంబరు 13 న వాయిదావేయబడిన ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ 1964 ఫిబ్రవరి 21 న సమావేశమవుతుందని నేడు ఇక్కడ ప్రకటించారు.

సభాపతి కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 3: సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఫిబ్రవరి 4 న కోయిలకుంట్ల వెళ్లి 10 న తేదీన తిరిగి వస్తారు. ఫిబ్రవరి 5 న పంచాయతీబోర్డులో మాట్లాడుతారు.

మంత్రుల కార్యక్రమం

హోంమంత్రి శ్రీ అహ్మదలీఖాన్ 6 వ తేదీన వనపర్తి వెడతారు. తరువాత కర్నూలు వెడతారు. మర్నాడు ఆళ్లగడ్డ, కడప, 8 న రాయచోటి, 10 న చాగలమర్రి. కర్నూలు చూచుకొని 11 న రాజధానికి తిరిగివస్తారు.

మార్కెట్ రేటుకు బియ్యం అమ్ముకోనివ్వాలి

ప్రభుత్వానికి ఏలూరు వర్తకసంఘం విజ్ఞప్తి: రైతునుండే ధాన్యం సేకరించాలని సూచన

ఏలూరు, ఫిబ్రవరి 1: మార్కెట్ రేటుకు బియ్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని వర్తకులకుకల్పించవలసిందిగా ఏలూరు వర్తకసంఘంవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం అమలు పరుస్తున్న ధాన్యసేకరణవిధానంలో వర్తకులకు సలుగుచున్న కొన్ని యిబ్బందుల నుద్దేశించి ఏలూరు వర్తకసంఘం తరఫున కార్యదర్శి శ్రీ కనిమళ్ళ రామారావుగారు ప్రభుత్వానికి క్రిందివిషయాలు తెలియజేశారు.

ఈ సంవత్సరం, ప్రభుత్వం అనుకున్న దానికంటే పంటలు చాలా తక్కువగా పండినవి కనుక, సేకరణవిషయంలో ప్రభుత్వం కొందిగానే సేకరించడం అవసరం లేదేమో, స్థానికప్రజలకే బియ్యం దొరకక యిబ్బంది కలిగే పరిస్థితి రావచ్చును. సేకరణవిషయంలో ధాన్యంకొని, బియ్యంక్రింద మార్చి అమ్ముటనే మిల్లరువద్ద నుండికాక, అసామివద్దనుండే సేకరించుట న్యాయసమ్మతము. అలాకాక మిల్లరువద్ద నదే నదే 'లెవీ' మాదిరిగా సేకరించడంవల్ల చలాయిబ్బంది కల్గుతోంది. అదీగాక ప్రభుత్వం తాము నిర్ణయించినదరకే 100 కి 40 పంతులు సేకరించికూడా, మిగిలిన 60 పంతులన్నైనా బిల్లానుండి బిల్లాకు పోవడం నిషేధించడంలో వారే విధానాన్నిబట్టి అలా చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఒకసారికాక, పలుసార్లు 'లెవీ' వద్దతిన సేకరించడం, తమ ఏ ఉత్తర్వుల ననుసరించి చేస్తున్నారో ప్రభుత్వం ప్రకటించలేదు.

ప్రభుత్వం 2 శాతం అమ్మకపు పన్ను మినహాయింపును కేంద్రానికి ఓపార్సు చేసినట్టు వింటాంచారు. ప్రభుత్వసేకరణ, రవాణాలపలనే మ్రగ్గుపడు, ఈ పన్ను ప్రనక్తి ఎందుకు వచ్చినదో కారణం తెలియడంలేదు. ప్రభుత్వం ప్రస్తుతం నిధిస్తున్న అమ్మకపు పన్ను, టర్నోవరుపన్ను 1-4-0 న్ను మినహాయించ నవసినదనీ, పలుసార్లు లెవీ విధానాన్ని రద్దుచేయవలసిందనీ కోరుచున్నాము.

ప్రభుత్వంవారి సేకరణరేట్లు, మార్కెటు రేట్లుకన్న చాలా తక్కువగా ఉంటున్నప్పుడు ప్రభుత్వంవారు తమ రేటుకు ధాన్యం సేకరించి పెట్టటికి, వర్తకుడు తాను అమ్ముకునే బియ్యాన్ని మార్కెటురేటుకు అమ్ముకునే అవకాశం యివ్వవలసిందిగా కోరారు.

(స్వ. వి.)

ఇదీ యథార్థం

మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. కాబట్టి మన ప్రణాళికల్లోకూడా వ్యవసాయ కార్యక్రమాలు ప్రాధాన్యం కలిగి ఉంటాయి. రెండో పంచవర్ష ప్రణాళికలో జరిగిన మొత్తం ఖర్చు రు. 18501 లక్షలు. ఇందులో రైతులకే అధిక ప్రయోజనంగల నేద్యపు నీటిపారుదల పథకాలకు రు. 5743 లక్షలు, వ్యవసాయ పథకాలకు రు. 3737 లక్షలు ఖర్చు జరిగింది. అంటే యీ రెండింటికికలిసి ప్రణాళిక మొత్తంలో సగానికిపైగా ఖర్చయింది. అలాగే సవరించబడిన మూడో పంచవర్ష ప్రణాళిక మొత్తం రు. 31266 లక్షలలో, సమాజాభివృద్ధి, సహకార కార్యక్రమాలతోసహా వ్యవసాయ పథకాలకు రు. 7984 లక్షలు, నేద్యపు నీటిపారుదల, వరదనివారణ పథకాలకు రు. 7533 లక్షలు ఖర్చవుతాయి. ఈ రెంటికీకలిసి మొత్తంలో 49.6 శాతం కేటాయించబడింది

మైనర్ ఇరిగేషన్ పథకాలు రైతులకు నేరుగా ప్రయోజనం కలుగజేస్తాయి. రెండో పంచవర్ష ప్రణాళికాకాలంలో మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకోసం రు. 811.47 లక్షలు ఖర్చు జరిగింది మూడో ప్రణాళికలో దీనికై రు. 2826 లక్షలు కేటాయించారు.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమంలో రైతులదే ప్రముఖ స్థానమని ప్రభుత్వం గుర్తిస్తున్నది. ప్రణాళికా పథకాలను పరిశీలిస్తే యీవిషయం స్పష్టమవుతుంది. జాతీయ నిర్మాణ కార్యక్రమంలోకూడా రైతులు తమ పాత్రను నిర్వహించవలసిఉంది.

ఇంకా శత్రువు మన సరిహద్దుల్లోనే పొంచి ఉన్నాడు. అత్యవసర పరిస్థితి తొలగిపోలేదు. మనందరం ఐక్యంగా ఉండాలి. ఆలోచించండి అందరూ.

ఆం. ప్ర. న. పౌ. శా.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703